**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ **సారథి**

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక




చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 02-03-2025 | సంపుటి : 11 | సంచిక : 50 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## ఇంటర్ విద్యార్థులకు బాబు శుభాకాంక్షలు



అమరావతి,మార్చి1 ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మార్చి1 నుంచి 17వ తేదీ వరకూ పరీక్షలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారంతా ఉత్తమ ప్రతిభ కనబరచాలని చంద్రబాబు ఆకాక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు సజావుగా రాయాలని మంత్రి లోకేశ్ కోరారు. వేసవి దృష్ట్యా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. డీహైడ్రేషన్‌కు గురికాకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# రాష్ట్రం నెత్తిన పదిలక్షల కోట్ల అప్పు

### రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో వైకాపా నేతలు లూటీ
### అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
### సంపద సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాం
### జిడి నెల్లూరులో సిఎం చంద్రబాబు నాయుడు

చిత్తూరు,మార్చి1: రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అడవి పందులు పొలాల్లో పడి ధ్వంసం చేసినట్లు రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో వైకాపా నేతలు లూటీ చేశారు. గడిచిన ఐదేళ్లు ప్రజలు అనేక బాధలు పడ్డారు.. మా ప్రభుత్వం అప్పు కోసం ప్రయత్నిస్తే.. ఏపీకి రుణాలు ఇచ్చే పరిస్థితి లేదంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. మేము ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తున్నాం.. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నాం.. ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నాం.. ఈ ఏడాది రూ. 3 లక్షల కోట్ల బ్జడెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. ఒక వైపు అప్పులకు వడ్డీ కడుతూనే.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొనసాగించా ల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా జీడి నెల్లూరు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. దీనిలో భాగంగా కల్లు గీత కార్మికునికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు ఇవ్వడం లేదు. గత ప్రభుత్వం పెన్షన్లను రూ. 3 వేలు చేసింది.. మేము వచ్చి రాగానే పింఛన్లను రూ. 4 వేలకు పెంచామని సీఎం అన్నారు.లబ్దిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నా నన్నారు. గత ఐదేళ్లలో లేని సంతోషం ప్రజల్లో కనపడుతోంది. నెలకు 8 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. తలసేమియా, డయాలసిస్ రోగులకు నెలకు 10 వేలు ఇస్తున్నాం. నెలకు 2800 కోట్లు, ఏడాదికి 33 వేల కోట్లు ఇస్తున్నాం. జీడీ నెల్లూరులో తల్లిదండ్రులు వదిలేసి వెళ్లిన ఇద్దరు ఆడ పిల్లలను ఆదుకొనేందుకు చర్యలు తీసుకున్నాము. పిల్లల అమ్మమ్మకు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆదేశించానని అన్నారు. చిన్న పిల్లల పేరుతో 2 లక్ష ల ఫిక్స్ డిపాడిజిట్ చేస్తామని చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వాన్ని మీ అర చేతిలోకి తెచ్చాంమని సీఎం అన్నారు. 9371 కోట్లు ఖర్చుపెట్టి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపాం. నాలుగు నెలల్లో 20 వేల కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులు చేశామని వెల్లడించారు. ఎనిమిది నెలల్లో ఉద్యోగుల రూ. 24 వేల కోట్ల బకాయిలు తీర్చామన్నారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం. పోలవరం నిర్మాణాలను వేగవంతం చేశాం. రైతులకు రాయితీతో సౌర విద్యుత్ ఉత్పత్తి కి అవకాశం కల్పిస్తాం. కుసుం పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూర్య ఘర్ పథకంతో ఉచితంగా కరెంట్ వచ్చే అవకాశం ఉంటుంది. సాంకేతికను




ప్రజలు అలవర్చుకోవాలి. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు నేనే పెట్టాను అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మగవాళ్ళు తాగేసి అప్పుడప్పుడూ బాధ్యత మరచినా? మహిళలు కుటుంబ బాధ్యతను తీసుకొంటున్నారని తెలిపారు. ఏసీ గదుల్లో కూర్చుంటే పేదల సమస్యలు, కష్టాలు తెలియవని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. క్షేత్రస్థాయిలో తిరిగితేనే అధికారులకు ప్రజల బాధలు తెలుస్తాయన్నారు. ఈ సందర్భంగా గత వైకాపా పాలనలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించింది. ఆ దారుణాలను ప్రజలు వెంటనే తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు' అని తెలిపారు.'ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల ముఖాల్లో ఆనందం కన్పిస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా ఒకటోతేదీనే ఇంటికెళ్లి పింఛన్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. దివ్యాంగుల పింఛన్లను రూ.6వేలకు పెంచాం. కిడ్నీ, తలసీమియా రోగులకు రూ.10వేలు ఇస్తున్నాం. తీవ్ర వ్యాధులతో కదల్లేని వారికి రూ.15వేలు ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏటా రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంపద ఎలా సృష్టించాలి అనేదానిపై నిత్యం ఆలోచిస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 12.9 శాతం వృద్ధిరేటు సాధించాం. కేంద్రంతో కలిసి చేసే పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం. నాగరిక ప్రపంచంలో పారిశుద్ధ్యం చాలా అవసరం. మరో 2 నెలల్లో రోడ్లపై గుంతలు పూడ్చడం పూర్తవుతుంది. రద్దీ ప్రాంతాల్లో నాలుగు వరుసల్లో కొత్త రోడ్లు వేస్తున్నాం.

# భారత్ ఇప్పుడు ప్రపంచ కార్ఖానా

న్యూఢిల్లీ : భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా తమ ఉనికిని చాటుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఉద్ఘాటించారు. తన 'స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి' ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోందని ఆయన చెప్పారు. ఢిల్లీలో ఎన్ఎక్స్‌టి కాన్‌క్లేవ్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, భారత్ అపరిమిత సృజనల భూమిగా మారుతోందని, అందుబాటులో పరిష్కారాలు కనుగొంటున్నదని, ప్రపంచానికి వాటిని సూచిస్తోందని తెలిపారు. ఈ కాన్‌క్లేవ్‌లోనే 'న్యూస్ఎక్స్ వరల్డ్' చానెల్‌ను ఆవిష్కరించడమైంది.'ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది. ప్రపంచం అంతటి నుంచి ప్రజలు భారత్‌ను సందర్శించి అవగాహన చేసుకోవాలని వాంఛిస్తున్నారు' అని మోడీ తెలియజేశారు. దేశం ఇప్పుడు తయారీ కేంద్రంగా, 'ప్రపంచ కార్ఖానా'గా ఆవిర్భవిస్తోందని ప్రధాని వెల్లడించారు. 'దశాబ్దాలుగా భారత్‌ను తమ పెరటి విభాగంగా ప్రపంచం పరిగణిస్తుండేది. ఇప్పుడు భారత్ ప్రపంచానికి కొత్త కర్మాగారంగా మారుతోంది. మేము ఇక ఎంత మాత్రం శ్రామికశక్తి కాము, కానీ దానికి బదులు ప్రపంచ శక్తిగా మారుతున్నాం' అని మోడీ చెప్పారు.భారత పెరుగుతున్న రక్షణ ఉత్పత్తులు తమ ఇంజనీరింగ్, సాంకేతిక బలాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నాయని ప్రధాని ఉద్ఘాటించారు. 'ఎలక్ట్రానిక్స్ నుంచి ఆటోమొబైల్ రంగం వరకు ప్రపంచం భారత స్థాయిని, సత్తాను తిలకించింది. భారత్ ప్రపంచానికి కేవలం ఉత్పత్తులను సమకూరుస్తుండడమే కాకుండా గ్లోబల్ సప్లయి చైన్‌లో విశ్వసనీయ, ఆధారపడదగిన భాగస్వామిగా



మారుతోంది' అని మోడీ చెప్పారు. వివిధ రంగాల్లో భారత నాయకత్వం ఏళ్ల తరబడి కఠిన శ్రమ, వ్యూహాత్మక విధాన నిర్ణయాల ఫలితమని ప్రధాని పేర్కొన్నారు.దేశం సెమీకండక్టర్లను, విమానవాహక నౌకలను తయారు చేస్తున్నదని, 'మఖానా', చిరుధాన్యాలు వంటి సూపర్ ఆహారాలను, ఆయుష్ ఉత్పత్తులను, యోగాను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారని మోడీ తెలియజేశారు. భారత్ ప్రపంచానికి సున్నా సిద్ధాంతాన్ని అందజేసిన భూమి అని, అది ఇప్పుడు అపరిమిత సృజనల భూమిగా మారుతోందని ప్రధాని చెప్పారు. 'ప్రపంచానికి భద్రమైన, వ్యయనియంత్రిత డిజిటల్ చెల్లింపు వ్యవస్థ అవసరమైనప్పుడు భారత్ యుపిఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)ను అభివృద్ధి చేసింది.ఇప్పుడు ఫ్రాన్స్, యుఎఇ, సింగపూర్ వంటి దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల్లో యుపిఐని మిళితం చేసుకుంటున్నాయి' అని ఆయన తెలిపారు. కొవిడ్ 19 మహమ్మారి సమయంలో భారతీయ వ్యాక్సిన్ ప్రపంచానికి దేశ నాణ్యమైన ఆరోగ్య సేవ పరిష్కారాలను ప్రదర్శించిందని ప్రధాని తెలియజేశారు. ఆరోగ్య సేతు యాప్ ప్రపంచ ప్రయోజనార్థం సార్వత్రిక వనరుగా మారిందని మోడీ చెప్పారు. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మూడవ విడత తిరిగి ఎన్నిక కావడం ప్రజల నమ్మకాన్ని ప్రదర్శించిందని ప్రధాని చెప్పారు. భారత్ నుంచి కొత్త ప్రపంచ వార్తా చానెల్ దేశ విజయాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తుందనే ఆశాభావాన్ని మోడీ వ్యక్తం చేశారు.

## ఆశా వర్కర్లకు సీఎం చంద్రబాబు వరాలు




అమరావతి, మార్చి 1: ఆశా వర్కర్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరాలు కురిపించారు. ఆశా వర్కర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిర్ణయించారు సీఎం. ఇందులో భాగంగా ఆశా వర్కర్లకు మొదటి రెండు ప్రసవాలకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆశా కార్యకర్తల గరిష్ట వయోపరిమితిని అంగన్‌వాడీ కార్యకర్తలతో సమానంగా 62 సంవత్సరాలకు పెంచనున్నారు. ఆశా కార్యకర్తలందరికీ ప్రయోజనం చేకూర్చేలా నిబంధనల ప్రకారం గ్రాట్యుటీ చెల్లించనున్నారు.

## గంగాధర నెల్లూరులో పెన్షన్ల పంపిణీ

### పలువురితో సెల్ఫీలు దిగిన చంద్రబాబు

చిత్తూరు,మార్చి1 చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. జీడీ నెల్లూరులో సీఎం స్వయంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానికులను పలకరించి పలువురితో సెల్ఫీలు దిగారు. దీనిలో భాగంగా ఓ మహిళకు పింఛను అందించిన సీఎం.. ఆమె కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆ ఇంట్లో ఉన్న ఇద్దరు ఆడపిల్లలకు రూ.2 లక్షల చొప్పున ఎఫ్‌డీ చేయాలని, వారిని సంక్షేమ పాఠశాలలో చదివించాలని అధికారులను ఆదేశించారు. సదరు మహిళ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు చెప్పారు.



## తప్పుచేస్తే చట్టం నుంచి తప్పించుకోలేరు

### శిక్షణ ఎవరిదైనా అనుభవించాల్సింది పోసానియే
### గోరంట్ల మాధవ్ నోరు అదుపుతో పెట్టుకుంటే మంచిది
### అనంతలో హోంమంత్రి వంగలపూడి అనిత



అనంతపురం,మార్చి1:తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని పేర్కొన్నారు. అనంతపురంలో జరిగిన ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌కు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరేడ్ ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైకాపా నేత, నటుడు పోసాని కృష్ణమురళి గతంలో అత్యంత దారుణంగా మాట్లాడినందుకే కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రంలో పోసాని మాటలను సమర్థించే వాళ్లు ఒక్కరైనా ఉన్నారా? అంతర్యుద్ధం గురించి మాట్లాడే గోరంట్ల మాధవ్.. తమ పార్టీలో జరుగుతున్న అంతర్యుద్ధం గురించి ముందు ఆలోచించాలి. ఇప్పటికైనా నోటిని అదుపులో పెట్టుకోవాలని గోరంట్ల మాధవ్‌ను హెచ్చరిస్తున్నా. నోటికొచ్చినట్టు మాట్లాడతాం అంటే కుదరదు. ఇక్కడ ఉన్నది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వం. ఏది పడితే అది మాట్లాడటం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. రెడ్ బుక్ ప్రకారం మేం ముందుకెళ్తే వైకాపా నేతలెవరూ రోడ్లపై తిరగలేరు. పోసానిపై రాష్ట్రవ్యాప్తంగా 17 కేసులు ఉన్నాయి. కక్షపూరిత రాజకీయాలు చేయడం లేదు.

## ఆనందంగా ఉందని తెలిపిన మంత్రి

కర్నూలు,మార్చి1: మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్రస్వామి గురు వైభవ ఉత్సవాల్లో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోగా.. మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం, లోకేష్ మాట్లాడుతూ.. రాఘవేంద్రస్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాఘవేంద్రస్వామిని దర్శించుకోవడంపై పలువురు పలు రకాలుగా చెప్పారు.. మా అమ్మకి ఫోన్ చేసి అభిప్రాయం అడిగా.. నీ మనసులో ఏముందో అదే మనస్ఫూర్తిగా ఆచరించు అని చెప్పిందని పేర్కొన్నారు. నా తల్లి కోరిక మేరకు శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నాను అని మంత్రి లోకేష్ చెప్పారు. ఇక, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, వర్షాలు బాగా కురిసి పాడి పంటలు బాగా పాండాలని ఆ రాఘవేంద్ర స్వామి వారిని కోరుకున్నాను

# సంపాదకీయం

ఆదివారం 02-03-2025

## అంతులేని ఆన్ లైన్ మోసాలు

2024లో ఆన్‌లైన్ మోసాలు భయానకంగా పెరిగాయి. వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటివాటిని స్కామర్లు దుర్వినియోగం చేస్తూ, నకిలీ ఖాతాలు, హానికరమైన లింకులు, ఏఐ ఆధారిత సాంకేతికతలతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఫలితంగా భారీ ఆర్థిక నష్టాలు నమోదవుతున్నాయి. 2024 తొలి భాగంలోనే భారత్‌లో రూ. 11,000 కోట్లకు పైగా నష్టం సంభవించినట్టు అంచనా.రోజు కు 6,000 ఫిర్యాదులు 'నేషనల్ సైబర్ క్రైమ్' పోర్టల్‌లో నమోదవుతుండగా, అంతర్జాతీయంగా ఈ న ష్టం రూ. 85.49 లక్షల కోట్లకు చేరుకుంది. ఏఐ ఆధారిత మోసాల పెరుగుదలతో డీప్‌ఫేక్ టెక్నాలజీ, ఆటోమేటెడ్ ఫిషింగ్ పద్ధతులు వాళ్ల దుర్మార్గాలను మరింత ప్రమాదకరంగా మార్చాయి. సోషల్ మీడి యా వేదికలు స్కామర్లకు ప్రధాన కేంద్రాలుగా మా రాయి.పెట్టుబడి మోసాలు, ఉద్యోగ మోసాలు, డిజిటల్ లోన్ యాప్ మోసాలు వంటివి బలహీన వర్గా లను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. గూగుల్ యాడ్స్, ఫేస్బుక్ మార్కెట్ ప్లేస్ వంటి వేదికలు సైబ ర్ నేరగాళ్లకు అవకాశంగా మారాయి. దీనిని ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం గూగుల్, మెటా వం టి టెక్ దిగ్గజాలతో కలిసి కఠిన చర్యలు చేపడుతున్న ది.'నేషనల్ సైబర్ క్రైమ్' థ్రెట్ అనలిటికల్ యూని ట్ వారు బ్యాంకులు, పోలీసులతో కలిసి ఆర్థిక మోసాలను అరికట్టే ప్రయత్నం చేస్తున్నారు. సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్స్ రిపోర్టింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా 5.75 లక్షలమంది బాధితులకు రూ. 16 బిలియన్ల మేర నష్టపరిహారం అందినట్టు సమాచారం.సైబర్ మోసాల బారినపడకుండా ఉండేం దుకు అనుమానాస్పద లావాదేవీలను ధృవీకరించడం, నకిలీ సందేశాలను క్రాస్‌చెక్ చేయడం, సోష ల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోకూడదనే జా గ్రత్తలు తీసుకోవడం ప్రజలకు అవసరం. మోసానికి గురైతే వెంటనే బ్యాంకులు, పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రభుత్వ నియంత్రణ, టెక్ సంస్థల చర్యలు, ప్రజల అప్రమత్తత కీలకం అని అందరం గుర్తించాలి.ఇటువంటి మోసాలను వాట్సాప్ నంబర్ ట్రేస్ చేయడం ద్వారా కనిపెట్టవచ్చని పేరు వెల్లడి చేయడానికి ఇష్టపడని ఒక పోలీసు అధికారి వివరించారు. ఆయన గతంలో సీఐడీ సైబర్ క్రైమ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుగా పని చేశారు.ఇలాంటి కేసుల్లో సంబంధిత సర్వీస్ ప్రొవైడర్‌కు ఒక నోటీసు ఇచ్చి వివరాలను సేకరించవచ్చని చెప్పారు. అయితే, బాధితులు పోగొట్టుకున్న సొమ్ము రూ.50,000 ఉంటే దానిని కనిపెట్టేందుకు పోలీసులకయ్యే ఖర్చు సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని చెప్పారు.తోడు, నేరాలు చోటు చేసుకుంటున్న స్థాయిలో సిబ్బంది ఉండరు. దాంతో, తక్కువ మొత్తం ఉన్న కేసుల పై దృష్టి సారించి విచారణ చేసేందుకు జాప్యం జరగడం లేదా అలసత్వం చోటు చేసుకోవడమో జరుగుతుంది" అని వివరించారు.ఈ వెబ్ సైట్లు నిర్వహిస్తున్న వారు ప్రధానంగా నేరం చోటు చేసుకున్న ఊర్లోనో, రాష్ట్రంలోనో ఉండరు. పక్క రాష్ట్రాలు, లేదా కొన్నిసార్లు విదేశాల నుంచి కూడా తమ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉంటారు. వారిని ట్రేస్ చేసిన తర్వాత చివరకు వారు ఎవరో నియమించిన సిబ్బంది అని తేలుతుంది. అసలు నేరస్తులను కనిపెట్టి పట్టుకోవడానికి చాలా సమయం పడుతుంది" అని చెప్పారు.సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులు డబ్బు అడిగినప్పుడు ట్రాన్స్‌ఫర్ చేయకుండా ఉ ంటే మోసానికి గురికాకుండా ఉండవచ్చని చెప్పారు.ఇటీవల హైదరాబాద్‌లో "మీ కంపెనీ నుంచి డబ్బును దొంగిలించింది నేనే, నాకు సహకరించిన వారిని విడుదల చేస్తే మీ డబ్బును వాపసు చేస్తా" అంటూ హైదరాబాద్ కు చెందిన ఒక సంస్థకు ఒక సైబర్ నేరస్తుడు మెయిల్ పంపారు. భువనేశ్వర్ కేంద్రంగా ఈ నేరం జరిగినట్లు పోలీసులు తెలిపినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.ఇలాంటి రక రకాల పర్సనల్, బిజినెస్, విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని, వ్యాపార అవకాశాలు కల్పిస్తామని చెబుతూ జరిగే ఫ్రాడ్‌లు వార్తల్లో కనిపిస్తూనే ఉంది.కోవిడ్ లాక్‌డౌన్ తర్వాత టెక్నాలజీ వాడకం పెరిగింది. నిత్యావసర వస్తువుల నుంచి ఇళ్ల కొనుగోలు వరకూ అన్నీ ఆన్ లైన్ ట్రాన్సాక్షన్‌లు జరుగుతున్నాయి. మొబైల్ యాప్స్ వాడకం పెరిగింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అందించిన డేటా ప్రకారం భారతదేశంలో 2020లో 50,035 సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఇది 2019 కంటే, 12 శాతం ఎక్కువ.టెక్నాలజీ వాడకంతో పాటు మోసాల సంఖ్య కూడా పెరిగిందని ఆంధ్ర యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వి. వల్లీ కుమారి చెప్పారు.సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజీలు లేదా లింక్ పంపించి ఆ లింక్ క్లిక్ చేయమని అడుగుతారు. లింక్ పై క్లిక్ చేసిన తర్వాత రిజిస్టర్ చేయమని అడుగుతుంది. కొన్నిసార్లు లింక్ క్లిక్ చేసిన తర్వాత ఓటీపీ ఎంటర్ చేయమని అడిగి దాని ద్వారా అకౌంట్‌లో డబ్బులను దొంగిలిస్తారని చెప్పారు.మొబైల్ ఎస్ఎంఎస్‌ల ద్వారా అపరిచితుల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయకూడదని ప్రొఫెసర్ వల్లీ కుమారి సూచించారు. సాధారణంగా ప్రముఖుల అకౌంట్లను టార్గెట్ చేసి ఇలాంటి పనులకు పాల్పడుతూ ఉంటారని ఆమె చెప్పారు.ఒకామెకు ఒక సంస్థలో ప్రాజెక్ట్ లీడ్‌గా ఉద్యోగం వచ్చిందని చెబుతూ, అందు కోసం నౌకరీ.కామ్ వెబ్ సైటు ద్వారా రిజిస్టర్ చేసుకుని వివరాలను పొందుపరచాలని కోరారు. అయితే, ఈ వెబ్‌సైటులో లాగ్ ఇన్ అయినప్పుడు హెచ్‌టీపీఎస్ తో ఉండటంతో ఆ వెబ్ సైట్ నమ్మశక్యమైందేనని ఆమె అనుకున్నారు. కానీ, అందులోంచి వేరే లింక్ క్లిక్ చేసినప్పుడు వెళ్లిన వెబ్ సైటు హెచ్‌టీపీఎస్ లేకపోవడంతో, అక్కడ ఆమెను ఓటీపీ అడగడం, ఎంటర్ చేయడంతో అకౌంట్లో డబ్బులన్నీ పోగొట్టుకున్నారు.ఇలాంటి వెబ్ సైట్లు చూసినప్పుడు లో వెబ్‌సైట్ పేరు, యూఆరెల్ బాక్స్‌లో లాక్ సింబల్ తో పాటు హెచ్‌టీపీఎస్

# ఏప్రిల్ 11న ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

కడప/ఒంటిమిట్ట(విజయ సారథి):అత్యంత చారిత్రాత్మక ప్రాశస్త్యం గల ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు హాలులో టీటీడీ ఈవో జే. శ్యామల రావు, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, డిఆర్వో విశ్వేశ్వర నాయుడులతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ 6వ తేదీ నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా ఏప్రిల్ 11వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు అత్యంత ప్రముఖులు, ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇంఛార్జిగా నియమిస్తామన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీతారాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే మంత్రులు, ఇతర ప్రముఖులకు బస సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎలాంటి షార్ట్ సర్క్యూట్ కు అవకాశం లేకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు ముందుగానే ఎలాంటి లోటుపాట్లు లేవని, సక్రమంగా ఉన్నాయని సర్టిఫికెట్ ను విద్యుత్తు అధికారులను ఆదేశించారు. విజయవాడ, హైదరాబాద్, తమిళనాడు నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున బస్సుల ఏర్పాటు అలాగే ఉమ్మడి కడప జిల్లాల నుండి బస్సులను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కడప, రాజంపేట, రాయచోటి వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు సౌకర్యార్థం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల సందర్శనకు బస్సుల ఏర్పాటు, దర్శన సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ను ఆదేశించారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పబ్లిక్ అడ్రెస్ సిస్టం ద్వారా కడప, రాజంపేట, ఇతర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమాచారం, ఉచిత బస్సుల సౌకర్యం పై ఎప్పటికప్పుడు సమాచారం తెలియచేయాలన్నారు. వచ్చిన భక్తులను గమ్యం స్థానాలకు సురక్షితంగా చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధంగా ఉంచాలని సంభందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, కార్డియాలజిస్టు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్కులు, ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాత్రి వేళలో కల్యాణోత్సవం జరుగుతుంది కనుక విద్యుత్ దీపాలంకరణ తో పాటు.. అత్యంత పటిష్ట చర్యలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టిటిడి ఈవో జె. శ్యామలరావు మాట్లాడుతూ..ఒంటిమిట్టలోని శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 06 నుంచి 15వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మార్చి చివరి నాటికి ఆలయంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, కల్యాణ వేదికను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. కడప జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. ప్రతి 15 రోజులకోసారి పనుల ప్రగతిని సమీక్షిస్తానని చెప్పారు. బ్రహ్మోత్సవాలపై ప్రచార రథాల ద్వారా కడప, అన్నమయ్య జిల్లా ప్రధాన పట్టణాలతోపాటు ఒంటిమిట్ట పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ ప్రకారం పూర్తి చేయాలని , భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని ఇంజనీరింగ్, తదితర శాఖ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 11న

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**
**ఏప్రిల్ 6వ తేదీ నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు**
**ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి**
**వారి బ్రహ్మోత్సవాలు**



శ్రీ సీతారాముల కల్యాణం :ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వేడుకగా నిర్వహించే ఈ కల్యాణానికి లక్ష మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో టిటిడి అధికారులు, కడప జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.భక్తుల రద్దీ నేపథ్యంలో ఒంటిమిట్ట ఆలయం పరిసరాలు, కల్యాణ వేదిక సమీపంలో ట్రాఫిక్ , భద్రతా, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిక, స్వామివారి తలంబ్రాలు పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేసవి నేపథ్యంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.బ్రహ్మోత్సవాలలో వాహన సేవలు06.04.2025 (శ్రీరామ నవమి) ? వృషభ లగ్నంలో ఉ. 9.30 ? 10.15 గం.ల మధ్య ధ్వజారోహణం, సా.7 గం.లకు శేష వాహనం07-04-2025 వేణుగాన అలంకారం హంస వాహనం08-04-2025 వటపత్రసాయి అలంకారం సింహ వాహనం09-04-2025 నవనీతకృష్ణ అలంకారం హనుమంత వాహనం10-04-2025 మోహినీ అలంకారం గరుడసేవ11-04-2025 శివధనుర్భాణ అలంకారం శ్రీ సీతారాముల కల్యాణం (రా॥ 8.30 గం॥లకు), గజవాహనం.12.-04-2025 రథోత్సవం13-04-2025 కాళీయమర్ధన అలంకారం అశ్వవాహనం14-04-2025 చక్రస్నానం ధ్వజావరోహణం(రా॥ 7 గం॥)15-04-2025 ??? పుష్పయాగం(సా॥ 6 గం॥).ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పటిష్ట బారికేడింగ్ ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డీఏ , మెప్మా పీడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు, టూరిజం అధికారి సురేష్ , డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డీపీఓ రాజ్యలక్ష్మి, ఆర్టీసీ ఆర్ ఎం ప్రసాద్ రెడ్డి, టిటిడి పిఆర్వో రవి, సమాచార శాఖ ఏడి వేణుగోపాల్ రెడ్డి, టిటిడి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి, రూటే... సెపరేట్



హైదరాబాద్, మార్చి 1, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నారు. ఆమె సింప్లిసిటీ, స్ట్రిక్ట్ గా ఉండే తత్వం గాంధీభవన్ లీడర్లను ఆశ్చర్యపడేలా చేస్తుంది. గతంలో ఎన్నడూ ఇలాంటి నేతను చూడలేదే అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకూ పార్టీ ఇన్ ఛార్జులుగా వ్యవహరించిన వారు విమానాల్లో రాకపోకలు, స్టార్ హోటల్స్ లో బస. వారు హైదరాబాద్ వచ్చారంటే లక్షల్లోనే ఖర్చయ్యేది. రోజుకు కొన్ని లక్షలు పార్టీ ఖర్చు చేయాల్సి వచ్చేది. కానీ మీనాక్షి నటరాజన్ తొలిసారి హైదరాబాద్ కు వచ్చినప్పుడు ఆమె వ్యవహరించిన తీరుతో అందరినీ ఆకట్టుకున్నారు. అలాంటి వారితో మాట్లాడాలన్నా, పైరవీలు చేయాలన్నా, ఫిర్యాదు చేయాలన్నా భయమేననట్లుగా ఆమె వ్యవహరించిన తీరు అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. ఉన్నత విద్య చదివి... మీనాక్షి నటరాజన్ మధ్యప్రదేశ్ లో బయోకెమిస్ట్రీలో పీజీ చేశారు. ఇండోర్ లో చదువుకుంటూనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ వైపు చూశారు. రాహుల్ గాంధీ సింప్లిసిటీని చూసి ఆమె కూడా అదే పార్టీని ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ విభాగమైన ఎన్.ఎస్.యూ.ఐ లో పనిచేశారు. తర్వాత 2008లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2009 ఎన్నికల్లో మందసౌర్ నుంచి పోటీ చేసి మీనాక్షి నటరాజన్ విజయం సాధించారు. గతంలో 2014, 2019 ఎన్నికల్లో ఓటమి పాలయి 2024 లో విజయం సాధించి ఎంపీగా ఎన్నికయ్యారు. రాహుల్ టీం లో ఒక సభ్యురాలిగా చేరారు. రాహుల్ గాంధీకి నమ్మకమైన నేతగా పేరుపొందారు.. ఇక మీనాక్షి నటరాజన్ ఈరోజు హైదరాబాద్ కు రైలులోనే వచ్చారు. తన బ్యాగ్ ను తానే మోసుకుంటూ వచ్చారు. కార్యకర్తలు, నేతలు ఆమె సామగ్రిని తీసుకునే ప్రయత్నం చేసినా సున్నితంగా వారించారు. తనకు స్వాగతం పలకడానికి ఎవరూ రావాల్సిన అవసరం లేదని ఆమె చెప్పడంతో పాటు కాచిగూడ రైల్వే స్టేషన్ లో దిగిన మీనాక్షి నటరాజన్ కు కేవలం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మరోఇద్దరు ముగ్గురు నేతలు మాత్రమే స్వాగతం పలికారు. ఎటువంటి హడావిడి లేకుండా ఆమె స్టార్ హోటల్ లో బస చేయకుండా సింపుల్ గా గెస్ట్ హౌస్ లోనే ఆమె బసచేశారు. తనకు కేటాయించిన వాహనంలోనే ఆమె గాంధీభవన్ కు చేరుకుని టీపీసీసీ విస్తృత సమావేశంలో పాల్గొన్నారు.. తన రాక సందర్భంగా ఎలాంటి హంగు, ఆర్భాటాలు చేయవద్దని మీనాక్షి నటరాజన్ ముందుగానే సూచించారు. తన పేరిట ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని ముందుగానే నేతలను హెచ్చరించారు. అలాంటివి తనకు చిరాకు అని మొహంమీదనే చెప్పిన మీనాక్షి నటరాజన్ అంతే సింపుల్ గా ఆమె గాంధీభవన్ కుచేరుకున్నారు. కాంగ్రెస్ లో ఏమాత్రం బలహీనత కనిపించినా వెంటనే క్యాష్ చేసుకోవడానికి ప్రయత్నించక మానరు. రాహుల్ గాంధీ మీనాక్షి నటరాజన్ మీద నమ్మకంతోనే ఇక్కడు పంపారు. ఇక్కడ పార్టీని సెట్ చేయడానికి, ప్రభుత్వంలో జరుగుతున్న తప్పొప్పులను ఎప్పటికప్పుడు టెన్ జన్ పథ్ కు అందించడానికే మీనాక్షి నటరాజన్ వచ్చినట్లు కనపడుతుంది.అందుకే కాంగ్రెస్ నేతలు మీనాక్షి నటరాజన్ ముందు ఏ మాత్రం తోక జాడించినా వెంటనే కట్ చేస్తారని పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి.

# సౌత్ హైదరాబాద్ పరుగులు

హైదరాబాద్, మార్చి 1, )రైజింగ్ తెలంగాణ పేరుతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. మరో భారీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత రింగ్ రోడ్డు నుంచి త్వరలోనే నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా దాదాపు.. 41.5 కిమీ మేర నిర్మించనున్నారు. దీనికి దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా పేరును పెట్టాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ.4.030 కోట్ల మేర ఖర్చు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అంచనాలు రూపొందించగా.. హైదరాబాద్ నగరాన్ని దక్షిణం వైపు విస్తరించాలన్న రేవంత్ ఆలోచనలకు ఈ ప్రాజెక్టు కీలకంగా పని చేస్తుందని అంటున్నారు.హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా రూపొందించాలనే ప్రణాళికల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో పాటుగా మహానగరాన్ని అన్ని వైపులా విస్తరించాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక. అందుకు తగ్గట్టుగానే.. ఓవైపే నెలకొన్న పరిశ్రమలు, ఐటీ సెక్టార్ వంటి రంగాలను నగరం చుట్టూరా విస్తరించేందుకు.. ఫ్యూచర్ సిటీని శంషాబాద్ వైపు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆలోచనలకు కొనసాగింపుగా.. మరో భారీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఇందులో భాగంగా.. ప్రస్తుతం నగరం చుట్టూ ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు రావిర్యాల ఇంటర్ ఛేంజ్ నుంచి ఆమన్ గల్ దగ్గర ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 41.05 కి.మీ మేర నిర్మించనున్నారు. ఓఆర్ఆర్ ? ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానంగా ఈ నూతన హైవే ఉండాలన్నది సర్కార్ ఆలోచనగా కనిపిస్తోందిప్రస్తుత మహానగరానికి ఓఆర్ఆర్ బాటలు వేస్తే.. భవిష్యత్ విశ్వనగర ఆవిష్కరణలో ఆర్ఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందన్నది తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే.. నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ, ఆదిభట్ల వంటి కీలక ప్రాంతాల నుంచి ఆమన్ గల్, దాని సమీప ప్రాంతాలకు రవాణాను సులభతరం చేయొచ్చని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు అయిన ఫ్యూచర్ సీటీకి సకల సౌకర్యాలు, అన్ని వైపుల

# రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్

హైదరాబాద్, మార్చి 1, తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో? అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండికూ?డా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయ్యె కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు.కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటిదూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది.

# ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు



-పదవికి వన్నెతెచ్చిన గొప్ప నాయకుడు
-నేడు ఆయన జయంతి
-శ్రీపాద జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

ప్రజాభిమానాన్ని చూరగోన్న మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు. ఈయన మార్చి 2, 1935న అప్పటి కరీంనగర్ జిల్లా ధన్వాడ గ్రామంలో (ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా) జన్మించారు. న్యాయవిద్య అభ్యసించిన శ్రీపాదరావు ప్రారంభంలో పంచాయతి కార్యాలయంలో క్రిందిస్థాయి ఉద్యోగిగా జీవనం ఆరంభించి, రాజకీయాలలో ప్రవేశించి సర్పంచిగా, సమితి అధ్యక్షుడిగా, భూ తనఖా బ్యాంకు చైర్మెన్‌గా, మూడుసార్లు మంథని శాసనసభ్యుడిగా, శాసనసభ స్పీకరుగా అంచెలంచెలుగా ఎదిగారు. 1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందినా మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించాడు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాధమికవిద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశాడు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణానంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నాడు. కొన్ని రోజుల తరువాత స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడిచేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచాడు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనాడు. పదవివస్తే ముఖంచాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగాడు. 1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మెల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించగలుగుతాడా అనే అంశం పై స్వపార్టీ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజకవర్గం నుండి పోటిగా విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి దిగారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగాఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్ధతుతో పదవి నదిష్టించారు. ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయా విశ్లేసకులతో ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యేక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్రఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యాడు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చాడు. పాలకపక్షం, ప్రాతినిధ్యం వహిస్తున్న అప్పటి శాసన సభ్యులు రామ్ రెడ్డి పై కనీసం పల్లెత్తు మాట, విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు.ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే పరిస్థితుల్లోనే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది. 1999 ఏప్రిల్ 13 న మహదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లివస్తున్న క్రమంలో మార్గ మధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి కరుకు తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారు. ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసింది. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుణ్ణి నిష్కారణంగా హతమార్చిన నక్సల్స్ పై విమర్శలు గుప్పు మన్నాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యేక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సైతం హుటాహుటిన మర్చురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరళివచ్చారు. నక్సల్స్ కు వెతిరేఖంగా నినాదాలు చీస్తూ, కన్నీటి పర్యంతమై అయన అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అయన మరణించిన ఇప్పటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు. అజాత శత్రువుగా పేరొందిన శ్రీపాదరావును బుచ్చి పంతులు అని పిలిచేవారు. ఆయన మరణానంతరం వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ఆయన ఐటి, పరిశ్రమల శాఖల మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో కీలక భూమిక పోషిస్తున్నారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం శ్రీపాదరావు జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడంతో అరుదైన గుర్తింపునిచ్చినట్టయింది.

# ఎమ్మెల్సీ సీటు కోసం... పోటా పోటీ...

హైదరాబాద్, మార్చి 1, )ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వచ్చేసింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు ఇప్పుడు ఖాళీ అవుతున్నాయి. అయినా ఇప్పుడున్న సంఖ్య ప్రకారం బిఆర్ఎస్ పార్టీకి వచ్చేది ఒక ఎమ్మెల్సీ స్థానం మాత్రమే. ప్రతిపక్ష పార్టీకి పదవులు రావడం చాలా రేర్. అలాంటప్పుడు వచ్చిన అవకాశాల్ని పట్టుకోవాలని పార్టీలో ప్రతి నేత ఆలోచిస్తారు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితిలోనూ అదే జరుగుతోంది. 38 మంది గెలిచినా.. పదిమంది కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో 28 మంది ఎమ్మెల్యేలు ప్రస్తుతం పార్టీలో ఉన్నారు. ఈ లెక్క ప్రకారం ఎమ్మెల్యే కోటాలో ఒక ఎమ్మెల్సీ గెలుచుకునే అవకాశం స్పష్టంగా ఉంది. ఖాళీ అవుతున్న నలుగురు మాజీ డిప్యూటీ సీఎం మహమ్మద్ అలీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ కేసీఆర్ అనుచరుడు సుభాష్ రెడ్డి, కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎగే మల్లేశం. సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ ఇద్దరు తమకు మరోసారి అవకాశం ఇస్తారని గట్టిగా నమ్ముతున్నారు. ఇక పార్టీలో గతంలో ఎమ్మెల్సీ స్థానం ఇచ్చిన గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉండి ప్రభుత్వ మారాక ఎమ్మెల్సీ రాని దాసోజు శ్రవణ్ కూడా ఈ అవకాశాన్ని ఆశిస్తున్నారు. ఎన్నికల తర్వాత పార్టీలో చేరి ఇప్పుడు పార్టీలో కీలకంగా ఉన్న మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా పోటీలో ఉన్నారు. ఇక దీంతో పాటు మాజీ మంత్రులు, మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన ఎమ్మెల్సీలు ఇదే సీటు కోసం ఆశలు పెట్టుకున్నారు. మరో ఆసక్తికర విషయమేంటంటే మొన్న తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో కేసీఆర్ పిలిచి మరీ సీనియర్ జర్నలిస్టు తంకశాల అశోక్‌ను పక్కన కూర్చోబెట్టుకున్నారు. దీంతో పార్టీలో ఆయన పేరు కూడా వినిపిస్తుంది. అయితే వీటన్నిటికంటే కొద్దిరోజుల క్రితమే సత్యవతి రాథోడ్‌కు కౌన్సిల్‌లో పార్టీ విప్ పదవిని కట్టబెట్టారు కేసీఆర్. దీంతో మరోసారి సత్యవతి రాథోడ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తారని గట్టిగా టాక్ వినిపిస్తుంది. ఎమ్మెల్సీ పదవి ముగుస్తుండటంగా ఇప్పుడు విప్ పదవి ఇవ్వడం అందుకు సంకేతంగా అనుకుంటున్నారు. మొత్తంగా ఒక్క ఎమ్మెల్సీ పదవి కోసం టిఆర్ఎస్ పార్టీలో 30 మంది దాకా పోటీ పడడం కనిపిస్తుంది.

# నడ్డా వారసుడి కోసం రంగం సిద్ధం...

న్యూఢిల్లీ, మార్చి 1,వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారం సాధించి, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీకి నెక్ట్స్ బాస్ ఎవరనే ప్రశ్న ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. జేపీ నడ్డా తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారని ఆ పార్టీతో పాటు దేశ రాజకీయ వర్గాలన్ని ఎదురుచూస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 15 లోపు బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. బీజేపీ అధ్యక్షుడి ఎన్నికకు, 50 శాతం రాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికలు తప్పనిసరి. దానికి ముందు, బూత్, మండల్, జిల్లా స్థాయిలకు ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం 36 రాష్ట్రాలలో 12 రాష్ట్రాలలో మాత్రమే ఎన్నికలు పూర్తయ్యాయి. కాబట్టి కనీసం ఆరు రాష్ట్రాలలో యూనిట్ చీఫ్‌ల ఎన్నికలు అవసరం.వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాంచ, గుజరాత్ రాష్ట్రాలలో బీజేపీ ఈ ప్రక్రియను వేగవంతం చేస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఎటువంటి మార్పు ఉండదు. అత్యున్నత పదవికి ప్రతిపాదిత పేర్లను సమర్పించాలని రాష్ట్ర ఇన్‌చార్జ్‌లను ఇప్పటికే పార్టీ అధిష్టానం కోరింది. ప్రస్తుతానికైతే ఏ ఒక్కరి పేరు కూడా బీజేపీ జాతీయ అధ్యక్షుడి రేసులో వినిపించడం లేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించబడాలంటే.. కచ్చితంగా ఆ వ్యక్తికి ఆర్ఎస్ఎస్ ఆమోదం ఉండాల్సిందే. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి, ఆ సిద్ధాంతాన్ని నమ్మి, పాటించే వ్యక్తికే బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి దక్కనుంది. 2019లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జేపీ నడ్డా పార్టీ బాధ్యతలను స్వీకరించారు. జనవరి 2020లో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన కంటే ముందు ప్రస్తుత కేంద్ర హోంమంత్రి అమిత్ షా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన నుంచి నడ్డా ఆ బాధ్యతలు స్వీకరించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా నడ్డా పదవీకాలాన్ని జూన్ 2024 వరకు పొడిగించారు. ఆ తర్వాత ఆయన ప్రభుత్వంలోకి ప్రవేశించడంతో, పార్టీ ఆయన తర్వాత ఎన్నికయ్యే అభ్యర్థుల కోసం చూస్తోంది. కానీ ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. పార్టీలోని అగ్రనేతలు ఈ అంశంపై ఏకాభిప్రాయం సాధించాలని ఆశిస్తున్నారు. మరి చూడాలి ఎంతో పవర్ ఫుల్ పొజిషన్‌గా భావిస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారో. బీజేపీ జాతీయ అధ్యక్ష రేసులో పలువురి పేర్లు ఉన్నాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెకెటరీ సునీల్ బన్సల్, అగ్రనేతలు ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్, వినోద్ తావ్డే వంటి ప్రముఖులు ఉన్నారు. అయితే, అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎవరనేది నిర్ధారణ కాదు.

# కృష్ణమ్మ చుట్టూ అన్నీ రాజకీయ రభసలే..!

హైదరాబాద్, మార్చి 1, కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. ప్రాజెక్టులు తక్కువ. అందుకే జల వివాదాలూ తక్కువే. గోదావరి విషయంలో తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌తో పెద్దగా నీళ్ల పంచాయతీ లేనే లేదు. కానీ.. కృష్ణానదితోనే వచ్చింది గొడవంతా. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. కృష్ణవేణి చెంత రాజకీయ మంటలు మాత్రం చల్లారలేదు. నీటి జాడ లేక బావులన్నీ ఎండమావులౌతుంటే బతుకులన్నీ ఎండిపోతుంటే.. వేసవి సీజన్ ముంచుకొచ్చి నడినెత్తిన కూర్చుంటానంటుంటే.. సాగు-తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొచ్చి నదీజలాల వాటాలపై సీరియస్‌గా దృష్టి పెట్టాయి రెండు తెలుగు ప్రభుత్వాలు.రెండురాష్ట్రాల మీదుగా సాగుతున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక.. తెలుగురాష్ట్రాల మధ్య నిప్పులు కురుస్తూనే ఉన్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకులు సడలిపోకుండా అతి జాగ్రత్తపడుతూ.. చివరాఖరికి సమస్యను సమస్యగానే ఉంచేశారు. తెలంగాణ గడ్డ మీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే టెన్షన్లు. కెఆర్ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాధం పెరుగుతూనే ఉంది.. ఎందుకు? ఒక్కో 'వాటర్ ఇయర్'లో 66:34 నిష్పత్తితో 512-299 టీఎంసీల చొప్పున క్రిష్ణనీళ్లను ఏపీ-తెలంగాణ రాష్ట్రాలు పంచుకోవాలి. ఇదీ విభజన తర్వాత జనాభా ప్రాతిపదికన 2015లో కుదిరిన ఒప్పందం. కాకపోతే.. ఈ డీల్ మాకు ఓకే కాదంటూ తెలంగాణ రాష్ట్రం పేచీ పెడుతూ రావడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. అప్పట్లో ఒక్క సంవత్సరం కోసం రాసుకున్న తాత్కాలిక డీల్ అది.. నిజానికి 71:29 దామాషాలో నీటి వాటాలు కేటాయించాలని వాదిస్తోంది తెలంగాణ. కనీసం ఫిఫ్టీ-ఫిఫ్టీ నిష్పత్తిలో క్రిష్ణమ్మ నీళ్లను పంచాల్సిందే అని మొండికేస్తోంది తెలంగాణ.ఇటీవల నెలరోజుల గ్యాప్‌లో నాలుగుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కిరాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వడంతో మీరూ మీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చేతులెత్తేసింది. నీటివాటాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలు. అఖిలపక్షం వేసుకుందాం.. ఢిల్లీకి బండి కట్టుకుందాం.. కేఆర్ఎంబీతో కొట్లాడదాం.. అవసరమైతే మోదీ ఇంటి దగ్గరే సిట్టింగేద్దాం.. అని అపోజిషన్ పార్టీ ఎక్కితొక్కేస్తుంటే ఉక్కిరిబిక్కిరవుతోంది రేవంత్ సర్కార్. అటు.. ఏపీ చాటుమాటుగా లెక్కకు మించి నీళ్లను వాడుకుంటోందనేది తెలంగాణ మోపుతున్న మరో అభియోగం. చంద్రబాబు ప్రభుత్వం నీళ్లను తరలించుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఫిడేల్ వాయిస్తున్నారంటూ సెటైర్ల తాకిడిని పెంచింది గులాబీ దండు.కృష్ణానదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వినిపించాయి. అయినా.. తమ వాదనలను కేఆర్ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా కార్నర్ అవుతోంది. కానీ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి నాటకాలాడుతున్నాయని, క్రిష్ణమ్మ నీళ్లను అప్పనంగా ఏపీకి సమర్పించారని రివర్స్‌లో కొడుతోంది కమలం పార్టీ. మీ రాజకీయాల్లోకి మమ్మల్ని లాగొద్దు మేస్టారూ.. అంటూ వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది ఏపీ సర్కార్.రెండు రాష్ట్రాల మధ్య ఇలా నీళ్ల లొల్లి పీక్స్‌కి చేరుకున్నా.. కృష్ణా రివర్ బోర్డు పెద్దలు దిక్కులు చూస్తున్నారు. ప్రతి 15 రోజులకొకసారి సమావేశమై నీటి వినియోగాన్ని సమీక్షించుకుందామంటూ.. వీళ్లను దేవుడే కాపాడాలి.. అని సణుక్కుంటూ.. ఇప్పటికింతే అని సమావేశాన్ని వాయిదా వేసి చక్కా వెళ్లిపోయారు ఛైర్మన్‌సారు. వీళ్లిద్దరి నీళ్ల కొట్లాటతో ఆయన తలబొప్పి కట్టడం ఇది పద్నాలుగోసారనుకుంటా..!విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి.. దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు రాసిచ్చి కూర్చుని మాట్లాడుకోండయ్యా అంటే.. ఇక్కడ ఎవరికి వారే యమునా తీరే. దీంతో.. ఏ ఏటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు.తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల కాన్సెప్ట్ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్ధాలు ఖాయమని, మనతో మనవే కొట్లాడుకుంటామని అప్పట్లో అసెంబ్లీ వేదికగా సీఎం హోదాలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు.. ఏటా వేసవి సీజన్ రాగానే రెండు రాష్ట్ర ప్రభుత్వాల చెవుల్ని ఇప్పటికీ తూట్లు పొడుస్తున్నాయి.శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం రెండు రాష్ట్రాలూ ఇప్పటికీ కయ్యమాడుతూనే ఉన్నాయి. 2023 డిసెంబర్ ఫస్ట్‌వీక్‌లో సాగర్ డ్యామ్‌పై హైపర్ టెన్షన్ సీన్లు మర్చిపోదామన్నా మర్చిపోలేం. అట్నుంచి వెయ్యిమంది, ఇట్నుంచి వెయ్యమంది పోలీసుల్నేసుకుని.. ఇరిగేషన్ అధికారులు బాహాబాహీ తలబడ్డ యాక్షన్ సీక్వెన్స్ అది. నీళ్ల వాటా విషయంలో కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఇప్పుడు రేవంత్.. ఒక్కోసారి వైఎస్ఆర్‌ని కూడా సీన్లోకి తీసుకొచ్చి కృష్ణా జలాల వివాదాన్ని జఠిలం చేస్తూనే ఉన్నాయి పొలిటికల్ పార్టీలు. ఎన్నికలొచ్చిన ప్రతీసారీ ఇదొక ప్రచారాస్త్రంగా కూడా మారుతోంది. రాయలసీమ ఎత్తిపోతలకు తెలంగాణ ససేమిరా అంటే.. పాలమూరు, దిండి ప్రాజెక్టుల మీద ఏపీ సర్కార్ చెయ్యడ్డం పెట్టడంతో.. గతంలో కూడా కేఆర్ఎంబీ మీటింగులు హీటెక్కాయి. ఏటా వేసవిలో నీటివాటాలపై జగన్, కేసీఆర్ ప్రభుత్వాధినేతలుగా ఉన్నప్పుడూ రాజీ కుదిరింది లేదు,2021లో కూడా కృష్ణా జలాల పంపకాలపై రెండు రాష్ట్రాల మధ్య లేఖల యుద్ధం జరిగింది.

# హ్యాండ్ టూ హ్యాండ్ ప్రదర్శన ప్రారంభం

హైదరాబాద్,బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శన మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటిఫుల్ వ్యవస్థాపకురాలు కిరణ్మయి అలివేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలులో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. భారతీయ సంస్కృతి లో పట్టు, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని కిరణ్మయి అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని, ప్రతి ఒక్కరు చేనేతకారులను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ, ఈ నెల 5వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు

# ట్రయాంగిల్ ఫైట్ లో గెలుపు మాదే

హైదరాబాద్, మార్చి 1,కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో గెలుపు ఎవరిది అనే చర్చ ప్రస్తుతం ఈ నాలుగు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ చూసినా, ఇద్దరూ అంతకన్నా ఎక్కువ మంది కలిసినా చోటా ఈ టాపిక్ రావడం లేదంటే ఆశ్చర్యమే. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రుల నమోదు ప్రారంభం నుండి ఇప్పటి వరకు అన్నీ వర్గాల్లో ఈ ఎన్నిక చాలా ముఖ్యమైన అంశం గా నిలిచింది. ఒకవైపు నమోదు చేసుకుంటూ మరోవైపు పార్టీ టికెట్ కోసం ప్రయత్నం చేసుకుంటూ ఒకరు ముందుకు సాగుతుంటే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు చేతులు కట్టుకొని, వచ్చిన తరువాత పార్టీ టికెట్ ప్రయత్నంలో కొంత మంది దృష్టి సారించటం వల్ల సమయానికి ప్రచారం చేయలేక వెనుకబడిపోయారు. ఈ విషయం లో నమోదు ప్రక్రియ, పరిచయ సభలు, ఆత్మీయ సమ్మేళనాలతో పధి అడుగులు ముందున్న ఆల్ఫోర్స్ నరేందర రెడ్డికి ప్రభుత్వంలో ఉన్న పార్టీ టికెట్ ఇవ్వడంతో ఆయన బలం పదింతలయ్యింది. ఆ పార్టీ టికెట్ ఆశించి, బంగపడ్డ మరో అభ్యర్థి కొత్తదారులు వెతుకుతూ, చివరికు బి.ఎస్.పి మద్దతుతో పోటీలో నిలిచాడు.మరోవైపు బి.జె.పి. ఎలాగైనా ఎంఎల్‌సి స్తానాన్ని కైవసం చేసుకోవాలనే ప్రయత్నంలో పోటీలో గట్టిగా నిలిచింధి. బీఆర్ఎస్. పార్టీ మాత్రమే పోటీలో అభ్యర్తులను పెట్టలేదు. ఆ పార్టీ టికెట్ కోసం ప్రయత్నం చేసిన వాళ్ళు పార్టీ టిక్కెట్ రాకపోవడమే వేరే పార్టీ నుంచీ పోటి చేయాల్సిన పరిస్తితి ఏర్పడింది. దీంతో టి.ఆర్.ఎస్. క్యాడర్ ఈ ఎన్నికల్లో ఎవరివైపు ప్రచారం చేయాలో తేల్చుకోలేక అగమ్య గోచారంలో పడ్డారు. కకావికలమైన పార్టీ క్యాడర్ అధిష్టానం నిర్ణయంపై అసంతృప్తికి లోనయ్యరు. ఒకవైపు ఎన్నికల యుద్ధం జరుగుతుండగా చేతులు కట్టుకొని ఇంట్లో కూర్చోవాల్సి వచ్చింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అన్నీ అనుకూలంగా మారాయి. బలమైనా అభ్యర్తిగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ అభ్యర్థిని ఈవిధంగా ఎదురుకోవాలో తెలియక సోషల్ మీడియాను వేదికగా చేసుకొని వ్యతిరేకతను కలుగచేసేందుకు చెసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు ఎవరికి వారే క్యాడర్‌లో ఉత్సాహం నింపుతూ ముందుకు సాగడం, వ్యూహాత్మకంగా ప్రత్యర్థుల ను ఎదుర్కోవడంలో వేసిన పాచిక లాతో పూర్థిగా విజయ సూచిక ఒకవైపు తూగింది. దీనికీ తోడు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావదంతో పార్టీలో జోష్ పెంచింది.

# ఉచిత అన్నదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్,పేదల ఆకలి తీర్చడం ఎంతో గొప్ప కార్యక్రమమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సనత్ నగర్ లోని మోడల్ కాలనీలో మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 90 రోజుల పాటు నిర్వహించే ఉచిత అన్నదాన శిబిరాన్ని ప్రారంభించి పేదలకు భోజనం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాల నుండి దాతల సహకారంతో పేదలకు ఎంతో నాణ్యమైన భోజనం అందిస్తూ ఆకలిని తీరుస్తుండటం పట్ల వారిని అభినందించారు. వేసవి ముగిసే వరకు ప్రతిరోజు సుమారు 300 మందికి భోజనం, 600 మంది వరకు మజ్జిగను అందించడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. ఆకలితో అలమటిస్తున్న అనేకమంది ఆకలిని తీరుస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ బుచ్చిబాబు, ట్రస్ట్ సభ్యులు రవీంద్ర బాబు, శశికాంత్, మాచారావు, నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, శేఖర్, రాజేష్ ముదిరాజ్, జమీర్, సమీ ఉల్లా, సీనియర్ సిటిజన్ సభ్యులు పార్థసారధి, మాణిక్ రావు, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకంలో వడపోత

నెల్లూరు, మార్చి 1, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ లో అయితే నిధులు కేటాయించారు. అయితే ఈ పథకాలకు సంబంధించి నిధులు సరిపోతాయా? లేవా? అన్నదానిపై చర్చ జరుగుతుంది. ఈ ఏడాది రెండు సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని ప్రకటించడంతో బడ్జెట్ లో ఎంత మేరకు నిధులు కేటాయిస్తారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే రెండు పథకాలకు అరకొరగా నిధులు కేటాయించారని, ఇది దేనికి సంకేతమని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలను ఈ ఏడాది అమలు చేస్తామని ప్రకటించింది. అన్నదాత సుఖీభవ పథకానికి 6,300 కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ పథకం అమలు చేయాలంటే దాదాపు పదివేల కోట్ల రూపాయలు అవసరం కాగా, 6,300 కోట్ల రూపాయలను కేటాయించడం చర్చనీయాంశమైంది. ఇక ఈ పథకాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో పయ్యావుల కేశవ్ చెప్పలేదు. ఈ ఏడాది మాత్రం అమలు చేస్తామని చెప్పారు. అంటే వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేస్తారని భావించాలి. కేంద్ర ప్రభుత్వం జూన్ లేదా జులై నెలలో విడుదల చేసే పీఎం కిసాన్ పథకం నిధులతో పాటు అన్నదాత సుఖీ భవ పథకాన్ని కూడా అమలు చేసే అవకాశాలున్నాయి. రైతులు ఇందుకోసం మరో మూడు నెలలు వెయిట్ చేయాల్సి ఉంటుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇక తల్లికి వందనం కార్యక్రమం ఈ ఏడాది ప్రభుత్వం అమలు చేయనుంది. మే నెల నుంచి అమలు చేస్తామని స్పష్టంగా బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. అయితే ఈ పథకం కింద 9,407 కోట్ల రూపాయల నిధులను మాత్రమే కేటాయించిందంటున్నారు. దాదాపు పదమూడు నుంచి పద్నాలుగు వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని చెబుతున్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత తక్కువ స్థాయిలో నిధులు కేటాయించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయని విపక్ష నేతలు అంటున్నారు.. ఈ రెండు పథకాలను ప్రస్తుతం బడ్జెట్ లో కేటాయించిన నిధులతో అమలు చేయాలంటే ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందంటున్నారు. ప్రధానంగా లబ్దిదారుల ఎంపికలోనే జల్లెడ పట్టే అవకాశముంది. స్పష్టమైన అర్హతలతో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉండటమే కాకుండా విద్యార్థుల హాజరు కూడా తల్లికి వందనం పథకంలో తీసుకునే అవకాశముంది. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద కూడా పీఎం కిసాన్ పథకం పొందే రైతులకు మాత్రమే చెల్లించే అవకాశలున్నాయి. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే జమ చేస్తామని చెబుతుంది కాబట్టి ఆ రకమైన నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. ఇక కౌలు రైతులకు కూడా ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం శుభపరిణామంగానే చూడాలి.మే నెల నుంచి... వచ్చే ఏడాది పాఠశాలలు ప్రారంభం కాగానే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తల్లికి వందనం పథకాన్ని ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మవొడి పథకం కింద తల్లి ఖాతాలోనే నిధులను జమ చేసేవారు. అయితే చంద్రబాబు నాయుడు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లికి వందనం పేరిట ప్రతి విద్యార్థికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులున్నా వారికి ఈ పథకం వస్తుందని కూడా చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో పదే పదే చెప్పారు. గత ప్రభుత్వం మాత్రం అమ్మఒడి ఇంటికి ఒక్కరికే ఈ పథకాన్ని అందించింది.. దీంతో పాఠశాలలు జూన్ నెల నుంచి ప్రారంభం కానున్నాయి. మే నెల నుంచి తల్లికి వందనం కింద నిధులు జమ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి వాళ్లు రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు ఉండాల్సి ఉంటుంది. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పడంతో ఇప్పటికే దీనిపై అధికారులు కసరత్తులు ప్రారంభించారు. హాజరు శాతం కూడా 75 శాతం పైన ఉంటేనే గత ప్రభుత్వం అమ్మఒడి పథకం నిధులు విడుదల చేసేది. దానిని ఈ ప్రభుత్వం అలాగే కొనసాగించే వీలుంది. దీంతో పాటు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికే ఈ పథకం వర్తింప చేయనున్నారు. తెలుపు రంగు రేషన్ కార్డు తప్పనిసరి. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా ఈ పథకం వర్తించదని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అయితే త్వరలోనే దీనికి సంబంధించి విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించనుందిన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల కు పెట్టుబడి సాయం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. మ్యానిఫేస్టోలో కూడా ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. మూడు విడతలుగా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. అంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆరువేల రూపాయల నిధులకు మరో పద్నాలుగు వేల రూపాయలు జత చేసి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఆరు వేల రూపాయలను మూడు విడతలుగా విడతకు రెండు వేల రూపాయల చొప్పున అందచేస్తుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పథకం కింద విడతకు నాలుగు వేల రూపాయలు జత చేసి ఇవ్వనుంది. అంటే కేంద్ర ప్రభుత్వం నిధులతో కలిపి ఒక విడతకు ఆరువేల, చివరి విడతకు ఎనిమిది వేల రూపాయల చొప్పున అందనున్నాయి. అయితే వచ్చే సీజన్ నుంచి అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈసారి విడుదల చేసే నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు వేల రూపాయలు జత చేసి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. దీంతో మరో సూపర్ సిక్స్ హామీని అమలు పర్చేందుకు సిద్ధమయిందని స్పష్టమయింది

## గుంటూరు, కృష్ణా... ఇప్పుడు చిత్తూరు

తిరుపతి, మార్చి 1, ఆంధ్రప్రదేశ్ లో వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను భయపెడుతున్నాయి. ఇప్పటికే అనేక మంది అరెస్టయ్యారు. కొందరు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. మరికొందరు ఇంకా జైలులోనే రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఇప్పటికే మాచర్లమాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ లు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. తర్వాత కొన్ని రోజుల క్రితం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా సినీ నటుడు పోసాని కృష్ణమురళికి రైల్వే కోడూరు కోర్టు పద్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. దీంతో పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై వైసీపీలో జోరుగా చర్చ జరుగుతుంది.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన నాటి నుంచి టీడీపీ, జనసేన క్యాడర్ నుంచి ఒకటే డిమాండ్ వినపడుతుంది. తమ అధినేతలను,వారి కుటుంబాలను కించపర్చే విధంగా మాట్లాడిన వారిని ఇంకా ఎందుకు లోపలెయ్యలేదంటూ తెలుగు తమ్ముళ్లు ఆవేశంగా ప్రశ్నిస్తున్నారు. అయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. కానీ తొమ్మిది నెలలవుతున్నా తమ అధినేతలను, కుటుంబ సభ్యలను కించపర్చిన వారిని అరెస్ట్ చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అరెస్ట్ చేయాలంటూ నిలదీస్తున్నారు. నిజంగా ఇది అధికారంలో ఉన్న నేతలపై కొంత ఒత్తిడి పెరిగిందనే చెప్పాలి. కానీ ఇప్పుడు పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై పెద్దయెత్తున ఊహాగానాలు చెలరేగుతున్నాయి. మాజీ మంత్రి కొడాలి నాని ఇందులో ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారని చెబుతున్నప్పటికీ, ఈసారి మాత్రం చిత్తూరు జిల్లాకు చెందిన ఒక నేతను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. అనంతపురం జిల్లాకు చెందిన హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మార్చి 5వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే గోరంట్ల మాధవ్ కంటే ముందుగా రెడ్డి సామాజికవర్గం నేత ఒకరిని అరెస్ట్ చేసే అవకాశముందని టీడీపీ క్యాడర్ పెద్దయెత్తున చర్చ జరుగుతుంది.ఇప్పటికే సదరు నేతపై అనేక కేసులు నమోదయి ఉండటంతో పాటు అనేక అక్రమాలు గత ప్రభుత్వ హయాంలో జరిగాయన్న నిర్ధారణకు రావడంతో త్వరలోనే అరెస్ట్ కు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. అదే జరిగితే వైసీపీలో ఒక కుదుపు కుదిపినట్లే అవుతుంది. ఎందుకంటే బడా నేతను అరెస్ట్ చేయడంతో టీడీపీ నేతలతో సుదీర్ఘకాలం వైరం ఉన్న ఆ నేత పనిపట్టాలని చిత్తూరు జిల్లా టీడీపీ నేతలు కూడా పట్టుబడుతున్నారు. దీంతో త్వరలోనే ఆ నేతను అరెస్ట్ చేసే అవకాశముంది. ప్రస్తుతం కృష్ణా, గుంటూరు జిల్లాలకే పరిమితమయిన అరెస్ట్ ల పర్వం చిత్తూరు జిల్లాకు పాకే అవకాశముందని తేలడంతో ఫ్యాన్ పార్టీలో కొంత అలజడి రేగిందనే చెప్పాలి. మొత్తం మీద వరస అరెస్ట్ లతో వైసీపీ నేతలు భయపడిపోతున్నారు.

## నిధుల లేకుండానే నిర్మాణం

విజయవాడ, మార్చి 1, అసంబద్ధ రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ తమకంటూ అమరావతిని ప్రజా రాజధానిగా ఏర్పాటు చేసుకుందన్నారు పయ్యావుల కేశవ్. దీనికి ఆనాడు ఆమోదం తెలిపి.. అధికారంలోకి రాగానే మాట మార్చారని వైసీపీపై విమర్శలు చేశారు. మాట మార్చడమే కాకుండా.. అమరావతి విధ్వంసానికి కూడా నడుం బిగించారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాట పట్టి తమను తాము కాపాడుకుంటూ రాజధానిని కూడా కాపాడుకున్నారని కితాబు ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా. రాజధాని పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పయ్యావుల ప్రకటించారు. రాజధాని అనేది ఓ ప్రాంతం కోసం కాదు... రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే గ్రోత్ ఇంజిన్‌గా అమరావతిని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.మహారాష్ట్ర అభివృద్ధికి ముంబై ఎంత కీలకమో, తెలంగాణ వృద్ధికి హైదరాబాద్ ఎంత ముఖ్యమో, మనరాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి అమరావతి నిర్మాణం అంతే అవసరమన్నారు పయ్యావుల. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ప్రపంచ స్థాయి మౌలిక నదుపాయాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా అమరావతిని ముంబై, హైదరాబాద్‌తో నరితూగే ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ చేసిన కామెంట్స్ గుర్తు చేశారు. రాజధాని నిర్మాణం కోసం అంత డబ్బులు ఇవ్వలేం... కాబట్టే మూడు రాజధానుల ఏర్పాటు అన్నారన్ని తెలిపారు. రాజధాని వనుల నిర్మాణం కోసం బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదని వివరించారు.కానీ రాజధాని పనులు ప్రారంభం కాబోతున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్టు అని మరోసారి పునరుద్ఘాటించారు. తనకు తానే ఆర్థిక వనరులు సంపాదించుకునే ప్రాజెక్టు అమరావతి అని పేర్కొన్నారు. అది నిజమని ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంక్, హడ్కో వంటి ఆర్థిక సంస్థల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమరావతికి నిధులు నమకూర్చే ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.

## కోనసీమ మొనాలిసా

కాకినాడ, మార్చి 1, మహా కుంభమేళా మొత్తానికి సోషల్ మీడియా వేదికగా సెంట్రాఫ్ అట్రాక్షన్ ఏమైనా ఉందంటే అది పూసలమ్ముకునే మోనాలిసానే... మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ అమ్మాయి ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో పూసలు అమ్ముకుంటుండగా ఆమె కళ్లకు, ఆమె అందానికి ఫిదా అయిన ఓ వ్యక్తి ఆమె వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు... ఇక ఆ వీడియో ఎవ్వరూ ఊహించలేనంతగా వైరల్ అయ్యి దేశవ్యాప్తంగా ట్రెండ్ అయ్యింది. అంతే కాదు భాషతో సంబంధం లేకుండా మోనాలీసా వీడియోలు సోషల్ మీడియా వేదికలపై చక్కర్లు కొట్టాయి. దీంతో మెయిన్ స్ట్రీమ్ మీడియా నుంచి యూట్యూబ్ ఛానెళ్లు సైతం మోనాలీసా ఇంటర్వ్యూ కోసం ఎగబడ్డారు. వీరే కాదు సాధారణ జనం కూడా ఆమెతో ఫోటోలు దిగేందుకు ఆమెను పోలీసులు దాచాల్సిన పరిస్థితి ఏర్పడిరది.ఆమె చివరకు ట్రైన్ ఎక్కి తమ సొంతూరుకు వెళ్లాల్సి వచ్చింది.. ఆ తరువాత ఆమెను బాలివుడ్ దర్శక నిర్మాత కలిసి చివరకు సినిమాలోకూడా తీసుకున్నారు.. అయితే అలాగే అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఓ తీర్థమహోత్సవంలో పూసలు అమ్ముకుంటున్న ఓ బాలికను వీడియో తీసి కోనసీమ మోనాలిసా అంటూ పోస్ట్ చేశాడో యువకుడు.. అయితే ఇప్పుడు ఆయువకుడు కేసుల్లో ఇరుక్కోవాల్సిన పరిస్థితి తలెత్తింది.కోనసీమ ప్రాంతంలో కాట్రేనికోన మండలం చెయ్యేరులో సత్తెమ్మతల్లి తీర్థమహోత్సవం మూడు రోజుల పాటు ఘనంగా జరిగింది. ఈ తీర్థమహోత్సవంలో ముమ్మిడివరానికి చెందిన ఓ బాలిక తల్లితండ్రులకు బాసటగా ఉండేందుకు పూసల దండలు, ఇతర అలంకరణ వస్తువులు అమ్ముతుండగా ముమ్మిడివరంకు చెందిన దుర్గాప్రసాద్ అనే యువకుడు కోనసీమ మోనాలీసా అనే క్యాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో పోస్ట్ చేశాడు. అది బాగా వైరల్ అయ్యింది.

## స్వాతంత్ర్య సమరయోధురాలు "నైటింగేల్ ఆఫ్ ఇండియా" సరోజినీ నాయుడు -నేడు ఆమె వర్ధంతి



స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహిళల కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేసిన వారిలో సరోజినీనాయుడు ప్రముఖు రాలు. కవిత్వంతో మాధుర్యన్ని కురిపించి ' నైటింగేల్ ఆఫ్ ఇండియా' గా ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారు. భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా, స్వతంత్ర భారతదేశపు మొదటి మహిళా గవర్నరుగా పనిచేసిన ఆమె రాజకీయాల్లో మహిళలకు అత్యున్నతస్థానం సాధ్యమే అని నిరూపించారు.ఫిబ్రవరి 13, 1897న హైదరాబాద్ లోని బెంగాలీ బ్రాహ్మణ కుంటుంబంలో ఆమె జన్మించారు. తల్లిదండ్రులు అఘోరనాథ చటోపాధ్యాయ, వరద సుందరీ దేవి. శాస్త్రవేత్త,తత్వవేత్త అయిన అఘోరనాథ చటోపాధ్యాయ హైదరాబాద్‌లో నిజాం కాలేజీ ని స్థాపించి, ప్రిన్స్‌పాల్‌గా చాలా కాలం పనిచేశారు. తల్లి వరద సుందరీ దేవి కవయిత్రి. అమ్మనాన్నల అక్షరజ్ఞానాన్ని, సాహిత్యా భిరుచిని పుణికిపుచ్చుకున్న సరోజిని నాయుడు చిన్నతనం లోనే ఉర్దూ, తెలుగు, ఆంగ్లం, పర్షియన్, బెంగాలీ భాషలు అనర్గళంగా మాట్లాడేది. పిబిషెల్లీ కవిత్వాన్ని ఆమె చాలా ఇష్టపడేవారు.మహిళల విద్యపై అనేక ఆంక్షలు ఉన్న ఆ రోజుల్లోనే తల్లిదండ్రుల ప్రోత్సహంతో సరోజిని ఉన్నతవిద్యను అభ్యసించింది. 1891లో జరిగిన మెట్రిక పరీక్షలో రాష్ట్రం లోనే ప్రథమస్థానం లో ఉత్తీర్ణత పొందిన ఆమె అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆమె తెలివితేటలకు ఆశ్చర్య పడిన నిజాం నవాబు ఆమెను విదేశాలకు పంపించాడు. 1898 వరకు ఇటలీ,స్విట్జర్లాండ్ లో ఉండి అపారమైన విజ్ఞానాన్ని సంపాదించిన ఆమె ఎందరో ప్రపంచప్రఖ్యాతి గాంచిన రచయితల కవిత్వాలు, గ్రంధాలు చదివారు. ఎన్నో కవితలను రాసి విదేశీయుల ప్రసంశలను అందుకున్నారు. స్వదేశానికి తిరిగివచ్చిన తరువాత డిసెంబర్ 2, 1898లో డాక్టర్ గోవిందరాజులు నాయుడును ప్రేమవివాహము చేసుకున్నారు. వారి విహహాన్ని సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జరిపించాడు. సమాజంలో కులాంతర వివాహలను వ్యతిరేకిస్తున్నరోజుల్లో ఆమె తీసుకున్న సాహసోపేత చర్య ఎందరో ఆగ్రహానికి గురి చేసినా సరోజిని వాటిని లెక్కచేయకుండా ధైర్యంగా నిలిచారు. సాహిత్యంలోనూ విశేషకృషి చేశారు. 1905 గోల్డెన్ థ్రెషోల్డ్, 1912లో దబర్డ్ ఆఫ్ టైమ్, 1917లో ది బ్రోకెన్ వింగ్, ద పోయెమ్స్ ఆఫ్ లైఫ్ అండ్ డెత్ తదితర కవితాసంపుటాలు ప్రచురించ బడ్డాయి.ప్రముఖపోరాటయోధుడు గోపాలకృష్ణాగోఖలేతో 1912 సంవత్సరంలో జరిగిన పరిచయం ఆమెలో నూతనఉత్తేజాన్ని తీసుకువచ్చింది. హిందూ ముస్లింల సఖ్యత గురించి ప్రజలకు వివరించాలని ఆమె నిర్ణయించుకున్నారు. మార్చి 22, 1912 లో లక్నో నగరంలో జరిగిన ముస్లింలీగ్ మహాసభలో హిందూ ముస్లీం భాయిభాయి అంటూ అనర్గళంగా ఆమె చేసిన ప్రసంగం ఎందరినో ప్రభావితం చేసింది. ఆమె వాగ్ధాటికి మంత్రముగ్ధులైన ప్రేక్షకులు చేసిన నినాదాలు మిన్నంటాయి. హిందూ ముస్లీంలు ఐక్యపోరాటం ద్వారా ఆంగ్లేయులను తరిమికొట్టాలన్న ఆమె సందేశం ఎందరిలోనూ మార్పు తీసుకువచ్చింది. జాతిపిత మహ్మాతగాంధీని 1914 లో కలిసిన సరోజిని ఆయనకు ముఖ్యఅనుచరురాలిగా మారారు. 1916లో లక్నోలో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో పాల్గొనడంతో ఆమె రాజకీయ జీవితం ప్రారంభం అయ్యింది. 1930లో దండయాత్ర, ఉప్పుసత్యాగ్రహాలలో పాల్గొనందుకు గాను ఆమె కారాగార శిక్షను అనుభవించారు. 1931లో లండన్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్‌లో గాంధీజితో పాటుగా పాల్గొన్నారు. రాయల్ సొసైటీకి సభ్యురాలిగా ఎన్నికైయ్యారు. ఆమె కవితకు కెయిజర ఇ హింద్ స్వర్ణ పతకం లభించింది. భారతజాతీయ కాంగ్రెస్‌కు మొదటి మహిళా అధ్యక్షురాలు గా ఆమె పేరు చిరస్మరణీయం. స్వతంత్ర్యభారతం లో ఆమె 1949 వరకు యునైటెడ్ ప్రావిన్సెస్‌కు గవర్నర్‌గా పనిచేసి మహిళలు రాజకీయ రంగంలోనూ రాణించగలరని నిరూపించారు. కవికోకిలగా ప్రసిద్ధి పొందిన ఆమె మార్చి 2, 1949 న లక్నోలో మరణించారు.

## 25 లక్షల ఇన్సూరెన్స్...

గుంటూరు, మార్చి 1, రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యమే ప్రధానంగా ఏపీ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రస్తుత బడ్జెట్ 2025లో ప్రజా సంక్షేమానికే పెద్ద పీట వేసింది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి కొండంత అండగా నిలుస్తోంది. ఏపీ ప్రజల కోసం సరికొత్త ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకొస్తోంది. నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఈ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు వార్షిక బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. రాష్ట్రంలో ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల బీమా సౌకర్యాన్ని తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాదు.. ఈ ఆరోగ్య బీమా పథకం ఈ ఏడాది నుంచి అమలులోకి రానుందని వెల్లడించారు. ఇందుకోసం ఆరోగ్యశాఖకు రూ.19,264 కోట్లను బడ్జెట్లో కేటాయించారు.మధ్యతరగతి, పేద ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా కార్పోరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయనున్నట్టు బడ్జెట్ ప్రసంగంలో ఆయన పేర్కొన్నారు. రూ. 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమాను అందించనున్నట్టు తెలిపారు.ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే.. ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నట్టు మంత్రి పయ్యావుల స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమల్లో ఉండగా.. అంతకన్నా మెరుగైనా వైద్య సేవలను అందించనుందా? అనేది తెలియాల్సి ఉంది. ఈ కొత్త ఇన్సూరెన్స్ స్కీమ్ అమలుకు సంబంధించి నియమ నిబంధనలపై ఎలాంటి ప్రకటన చేయలేదు. దాంతో ఎవరెవరు ఇందుకు అర్హులు అనేది స్పష్టత లేదు.ప్రస్తుత రోజుల్లో ఆస్పత్రుల ఖర్చులు భారంగా మారిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ఇన్సూరెన్స్ సామాన్య, మధ్యతరగతి వారిలో వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించనుంది. మెరుగైన ఇన్సూరెన్స్ కవరేజ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని నిలుస్తుందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించి కొత్త నిబంధనలు విడుదల చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు

## వచ్చే ఫస్ట్ నుంచి పురుష పొదుపు సంఘాలు

ఏలూరు, మార్చి 1, మహిళా సంక్షేమం కోసం తెలంగాణ, ఏపీతో పాటు కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రారంభించింది. వారికి స్వయం ఉపాధి కల్పించడంతో పాటు.. ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశ్యంతో పొదుపు సంఘాలకు రుణాలను మంజూరు చేస్తోంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహిళలకు డ్వాక్రా గ్రూపులు ఉన్నట్లుగానే ఏపీలో పురుష కార్మికులకు కూడా పొదుపు సంఘాలు ఏర్పాటు కానున్నాయి. వీరికి కూడా రుణాలను మంజూరు చేయనున్నారు.1982లో ప్రారంభించిన డ్వాక్రా పథకం గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంత మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో తోడ్పాటును అందిస్తోంది. ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే కాకుండా.. స్వయం ఉపాధి అవకాశాలను ఈ పథకం కల్పిస్తుంది. ఈ పథకంలో మహిళలకు చాలా తక్కువ వడ్డీతో రుణాలను మంజూరు చేస్తారు.దీని మాదిరిగానే పట్టణాల్లో అసంఘటిత రంగంలో పనిచేసే పురుషుల కోసం స్వయం శక్తి బృందాలు ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం రుణాలను అందించనుంది. దీనిలో భాగంగానే పురుషుల కోసం ప్రత్యేకంగా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది.దేశవ్యాప్తంగా ఈ పథకం ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానుంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నంలో ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ కింద 2,841 గ్రూపులను ఏర్పాటు చేసినట్లు మెప్మా అధికారులు పేర్కొన్నారు. ఔజఒఓ (నేషనల్ అర్బన్ లైవ్‌లీవుడ్ మిషన్) 2.0 కొత్త గైడ్‌లైన్స్ ప్రకారం.. మహిళలు ఎలాగైతే స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పడి రుణాలు పొందుతున్నారో.. అలానే పురుషులకు కూడా రుణాలను అందించేందుకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ పథకం రూపొందించినట్లు మెప్మా అధికారులు తెలిపారు.డ్వాక్రా సంఘంలోని మహిళలు గ్రూపుగా ఏర్పడిన విధంగా.. పురుషులు కూడా కనీసం 5 మందితో గ్రూప్ ఏర్పాటు చేసుకోవచ్చు. గరిష్టంగా ఎంత మందైనా ఈ గ్రూపులో చేరవచ్చు. ఇలా ఒక గ్రూపుగా ఏర్పడిన వారికి మాత్రమే బ్యాంకులు రుణాలను మంజూరు చేస్తాయి. దీనిని వాయిదాల రూపంలో బ్యాంకులకు తిరిగి చెల్లించవచ్చు.

## నిరాశే మిగిలింది

### మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం,..ఏపీ బడ్జెట్ ద్వారా ప్రజ లకు నిరాశే మిగిలిందని మాజీ మంత్రి గుడి వాడ అమర్నాథ్ అన్నా రు.వైఎస్ జగన్ ను విమర్శించడాని కే బడ్జెట్ ప్రసంగం అంత జరిగింద ని,నిత్యం జగన్నమాస్మరణతోనే కూటమి పాలన జరుగుతుందని చెప్పారు.ప్రజల నమ్మకాన్ని కూటమి పాల న కోల్పోయిందని,జగన్ కంటే ఎక్కువ పథకాలు ఇస్తారని ప్రజలు భావించార ని,చంద్రబాబు అంటే మోసమని మరో సారి రుజువైందని అన్నారు.తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు నిధుల్లో కోత పెట్టారని,ఆడ పిల్లకు వందనం, ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి కి అసలు నిధులే కేటాయించ లేదని అన్నారు.వైఎస్ జగన్ మేని ఫెస్టో ను భగవద్గీతగా భావించా రని,90 శాతానికి పైగా హామీలు అమలు చేశారని,జగన్ మోహన్ రెడ్డి విలువ ఇప్పుడు అందరికీ తెలుస్తుందని,కొవిడ్ సమయంలో ను సంక్షేమ పథకాలను అమలు చేశారని,కూటమి ఎన్నికల హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని చెప్పారు.

# బంగాళదుంప తింటే బరువు పెరుగుతారా?. . ఎలా తింటే మంచిది?



బంగాళదుంప గురించి చాలా మంది అనేక అపోహలు ఉన్నాయి. దీనిని తింటే బరువు పెరుగుతారా? ఎలా తీసుకోవాలి అనే సందేహాలు ఉన్నాయి. బంగాళదుంపలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండడం వల్ల దీనిని బరువు పెరిగే ఆహారంగా భావించడం సహజమే. అయితే, బంగాళదుంపను సరైన పద్ధతిలో, సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకుంటే ఇది ఆరోగ్యానికి హానికరం కాదు. బంగాళదుంపలోని పోషక విలువలు బంగాళదుంప పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్లు, విటమిన్ అ, పొటాషియం, విటమిన్ ః6, డైటరీ ఫైబర్ వంటి పోషకాలు అందిస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉండడం వల్ల, ఇది శరీరంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. కానీ బంగాళదుంపను పక్షవతంగా మరియు అదనపు ప్రాసెసింగ్ లేకుండా తీసుకుంటే, ఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." బరువు పెరగడంలో బంగాళదుంప పాత్ర బంగాళదుంపలో అధిక కార్బోహైడ్రేట్లు ఉండటం వలన, ఎక్కువగా తీసుకుంటే అదనపు కేలరీలు శరీరంలో చేరి కొవ్వుగా మారే అవకాశం ఉంటుంది. దీని వల్ల, అధిక పరిమాణంలో తీసుకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వేయించిన బంగాళదుంపలు (ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్) అధిక నూనెతో తయారవుతాయి, ఇవి ఆరోగ్యానికి హానికరం. తగిన విధంగా ప్రాసెస్ చేయని బంగాళదుంపలు బరువు పెరిగేందుకు కారణం కావచ్చు. బంగాళదుంపను తగిన పద్ధతిలో తినడం వల్ల కలిగే ప్రయోజనాలు సరైన విధానంలో బంగాళదుంపలను ఉడకబెట్టిన పద్ధతిలో తీసుకుంటే, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. తక్కువ పరిమాణంలో కార్బోహైడ్రేట్లను శరీరానికి అందించడంలో ఇది సహాయపడుతుంది. తక్కువ ప్రాసెసింగ్ ఉన్న బంగాళదుంపలు శరీరానికి తగిన శక్తిని ఇస్తాయి, అందువల్ల ఇది శక్తి వనరుగా ఉపయోగపడుతుంది. బరువు పెరగకుండా తినడం ఎలా? తక్కువ పరిమాణంలో తీసుకోవడం: అధిక పరిమాణంలో కాకుండా, తగిన పరిమాణంలోనే బంగాళదుంపలు తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు చేరకుండా ఉంటుంది. వేయించకుండా ఉడికించడం, ఆవిరిలో వేపడం: ఉడకబెట్టిన బంగాళదుంపలు తక్కువ కేలరీలు కలిగి ఉంటాయి. అవి నూనె , ఫ్యాట్‌ను తగ్గిస్తాయి, దీనివల్ల బరువు పెరగకుండా ఉంటుంది. సమతుల్య ఆహారంతో కలిపి తినడం: బంగాళదుంపలను ప్రోటీన్, ఇతర కూరగాయలతో కలిపి తింటే శరీరానికి పూర్తి పోషక విలువలు అందుతాయి. "ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!" బంగాళదుంపను తీసుకోవడంలో జాగ్రత్తలు బంగాళదుంపను అధికంగా వేయించి లేదా జంక్ ఫుడ్ రూపంలో తీసుకోవడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఎక్కువ చక్కెర ఉన్నవారికి ఇది తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిది, ఎందుకంటే ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది. సరైన పద్ధతిలో బంగాళదుంపలను తక్కువ పరిమాణంలో తీసుకుంటే, బరువు పెరిగే సమస్య తలెత్తదు. బంగాళదుంపలను ఆరోగ్యకరంగా తీసుకోవడం వల్ల శక్తిని అందించడంలో సహాయపడుతుంది, బరువు పెరగకుండా శరీరాన్ని సమతుల్యంగా ఉంచుతుంది.

# ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!



ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం అనేది ఆరోగ్య పరిరక్షణలో ఒక చక్కని సహజ పద్ధతిగా పరిగణించబడుతోంది. కరివేపాకు అనేది భారతీయ వంటలలో కీలకంగా ఉపయోగించే పత్రి, కానీ దీని ఆరోగ్య ప్రయోజనాలు మరింత విశాలంగా ఉన్నాయి. ఇది విటమిన్ ం, విటమిన్ ః, విటమిన్ అ, విటమిన్ ఇ, మరియు ఐరన్ వంటి పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయి. 1. జీర్ణశక్తిని మెరుగుపరచడం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది మరియు కడుపులో మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, పౌష్టికాంశాలను శరీరానికి సులభంగా అందనివ్వడంలో సహాయపడుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." 2. మధుమేహం నియంత్రణ కరివేపాకు మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. ఖాళీ కడుపుతో దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కరివేపాకులో ఉండే యాంటీడయాబెటిక్ గుణాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రోజూ ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే, రక్తంలో గ్లూకోజ్ స్థాయి నిలకడగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. 3. ఐరన్ లోపాన్ని తగ్గించడం కరివేపాకులో పుష్కలంగా ఐరన్ ఉంటుంది, ఇది రక్తహీనత (అనేమియా) సమస్యను తగ్గించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల శరీరంలో ఐరన్ పెరుగుతుంది, తద్వారా రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి మెరుగుపడుతుంది. ముఖ్యంగా మహిళలకు ఇది చాలా ఉపయోగకరం, ఎందుకంటే వారిలో ఐరన్ లోపం ఎక్కువగా ఉంటుంది. 4. శరీరాన్ని డీటాక్స్ చేయడం కరివేపాకు డీటాక్స్ గుణాలు కలిగి ఉంది. ఖాళీ కడుపుతో దీనిని తింటే శరీరం నుండి హానికరమైన టాక్సిన్స్ తొలగిస్తాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది, అలాగే జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. ఇది శరీరాన్ని తేలికగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. "పచ్చిమాంసం ఫ్రిజ్ లో పెట్టి తర్వాత వండుకు తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!" 5. చర్మ సౌందర్యం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ వంటి పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది చర్మంపై ఉన్న ముడతలు, మొటిమలు, ఇతర సమస్యలను తగ్గిస్తుంది. క్రమంగా తినడం వల్ల చర్మం నిగారింపుగా, అందంగా ఉంటుంది. 6. హృదయ ఆరోగ్యం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి, ఇవి హృదయానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకుంటాయి, తద్వారా రక్త ప్రసరణ సరిగా జరుగుతుంది. దీని వల్ల హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకోవడం హృదయ ఆరోగ్యానికి ఉత్తమం. 7. కీళ్ళ నొప్పులు తగ్గడం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల కీళ్ళ నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకుంటే కీళ్ళ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరం. "పచ్చి కొబ్బరి తింటున్నారా? పోషకవిలువలు, ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకోండి! " 8. జుట్టు ఆరోగ్యం కరివేపాకు తినడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే బీటా-కెరోటిన్ , ప్రోటీన్లు జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తాయి, జుట్టు రాలడం తగ్గించి, జుట్టును బలపరుస్తాయి. జుట్టు కాంతివంతంగా ఉండడానికి ఇది సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా ఈ ప్రక్రియను రోజూ పాటించడం వల్ల శరీరం మొత్తం శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

# ఆవలింతలు ఎందుకు వస్తాయో తెలుసా..?



ఆవలింత సాధారణ చర్య, అయితే ఎక్కువగా ఆవలిస్తే ఆలోచించాల్సిన విషయమే. మీరు ఎక్కువగా ఆవలిస్తున్నారా? దానికి కారణాలు ఇక్కడ తెలుసుకోండి, నివారణ మార్గాలను చూడండి. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉండొచ్చు. కొన్ని సాధారణ కారణాలు ఇవే: సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల శరీరానికి అవసరమైన విశ్రాంతి లభించదు. దీంతో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శారీరకంగా లేదా మానసికంగా చాలా అలసిపోవడం కూడా ఆవలింతలకు దారితీస్తుంది.ఏమీ చేయకుండా బోర్‌గా ఉంటే ఆవలింతలు రావచ్చు. "మహిళలు లోదుస్తులు వల్ల లాభనష్టాలు ఇవే..!" గదిలో గాలి సరిగా లేకపోతే లేదా ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం వల్ల ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల ఆవలింతలు వస్తాయి.కొన్ని రకాల మందులు, ముఖ్యంగా నిద్ర మందులు, ఆవలింతలను ప్రేరేపిస్తాయి.స్లీప్ అప్నియా, అలర్జీలు, ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలు కూడా ఆవలింతలకు కారణం కావచ్చు.పార్కిన్సన్స్, మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి.ఆందోళన, ఒత్తిడి వంటి భావోద్వేగాలు కూడా ఆవలింతలను ప్రేరేపిస్తాయి. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి? పావుగంటలోనే మూడుసార్ల కంటే ఎక్కువగా ఆవలిస్తే ఆవలింతలతో పాటు వేరే ఆరోగ్య సమస్యలు కూడా ఉంటే ఆవలింతలు నిద్ర, పని లేదా రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తే ఆవలింతలను తగ్గించడానికి చిట్కాలు: సరిగ్గా నిద్రించండి. రోజూ వ్యాయామం చేయండి.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.తగినంత నీరు తాగండి.ఒత్తిడిని తగ్గించుకోండి.పరిసరాలను చల్లగా ఉంచండి.కాఫీ, టీ వంటి కాఫీన్ ఉన్న పానీయాలను తక్కువగా తాగండి. " నత్తలు తింటే ఏమౌతుందో తెలుసా..?" కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । ముఖ్యమైన విషయం: ఆవలింతలు సాధారణంగా తీవ్రమైన సమస్య కాదు.

# పండ్లు తినడం మంచిదా? జ్యూస్ తాగడం మంచిదా?




పండ్లు తినడం మంచి ఆరోగ్యకరమైన అలవాటుగా పరిగణించబడుతుంది. పండ్లలోని పోషకాలు, విటమిన్లు, ఫైబర్, మరియు యాంటీఆక్సిడెంట్లు శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అయితే, పండ్లు తినడం మరియు వాటి జ్యూస్ తాగడం మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. రెండింటి వల్ల కలిగే ప్రయోజనాలు, లోపాలు గురించి తెలుసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యకరమైన ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఫైబర్ అధికంగా ఉండటం: పండ్లలో సహజసిద్ధంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది మరియు ప్రాసెస్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. ఫైబర్ హృదయ ఆరోగ్యానికి మంచిది , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "సీతాఫలం ఆకులు కన్పిస్తే ఇంట్లో తెచ్చిపెట్టుకోండి.. ఎందుకంటే?" మధుమేహం ఉన్నవారికి మంచిది: పండ్లలోని చక్కెర సహజమైనది కాబట్టి, ఇది నెమ్మదిగా శరీరంలో శోషితమవుతుంది. దీని వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా నియంత్రించబడతాయి, ఇది మధుమేహం ఉన్నవారికి మంచి పరిష్కారం. యాంటీఆక్సిడెంట్లు అధికం: పండ్లలో విటమిన్ అ, విటమిన్ ం, ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి, శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. డీహైడ్రేషన్ నుంచి రక్షించడం: పండ్లు సహజంగా నీటిని కలిగి ఉంటాయి, శరీరాన్ని ఆహ్లాదంగా ఉంచడంలో సహాయపడతాయి. కొన్ని పండ్లలో 80-90% నీటి శాతం ఉండటం వల్ల దాహం తీర్చడంలో, డీహైడ్రేషన్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. "రోజూ ఈ ఒక్క పండు తింటే చాలు రక్తపోటు రమ్మన్నా రాదు!" జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు శరీరానికి తక్షణ శక్తి : జ్యూస్ త్రాగడం ద్వారా శరీరానికి వెంటనే గ్లూకోజ్ అందుతుంది, ఇది తక్షణ శక్తిని అందించడానికి ఉపయోగపడుతుంది. క్రీడాకారులు లేదా శరీర శ్రమ చేసే వారికి ఇది ఒక శక్తి వనరుగా పనిచేస్తుంది. : కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । బీ వెయిట్ మేనేజ్‌మెంట్: కొంతమంది మద్యం, మోటు పదార్థాలను తగ్గించడానికి జ్యూస్ తీసుకోవడం వల్ల శరీరానికి తేలిక ఉంటుంది. పండ్లు తినడానికి సమయం లేకపోతే, జ్యూస్ త్రాగడం వేగంగా శక్తి ఇవ్వవచ్చు. వివిధ పండ్ల మిశ్రమం: పండ్లను మిక్స్ చేసి జ్యూస్ రూపంలో త్రాగడం ద్వారా వేర్వేరు పండ్లలోని పోషకాలను ఒకేసారి తీసుకోవచ్చు. ఈ పండ్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి!!" తేడాలు - లోపాలు ఫైబర్ లోపం: పండ్లను తినేటప్పుడు అందే ఫైబర్, జ్యూస్ తీసుకోవడం ద్వారా అందదు. జ్యూస్ త్రాగేటప్పుడు ఫైబర్ తొలగిపోతుంది, ఇది జీర్ణ ప్రక్రియలో కొంత నెమ్మదింపుగా ఉంటుంది. చక్కెర అధిక శాతం: జ్యూస్ తీసుకోవడం వల్ల పండ్లలోని సహజ చక్కెర నేరుగా శరీరానికి అందుతుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను త్వరగా పెంచుతుంది, ఇది మధుమేహం ఉన్నవారికి, లేదా అధిక బరువు ఉన్నవారికి నష్టం కలిగిస్తుంది. తక్కువ తృప్తి: పండ్లను తిన్నప్పుడు తృప్తి త్వరగా కలుగుతుంది, కానీ జ్యూస్ త్రాగినప్పుడు ఈ తృప్తి ఉండదు. దీనివల్ల ఎక్కువ మోతాదులో జ్యూస్ త్రాగి అదనపు క్యాలరీలు తీసుకునే అవకాశం ఉంటుంది. కృత్రిమ పదార్థాల మిశ్రమం: మార్కెట్లో లభించే పండ్ల రసాల్లో రసాయనాలు, కృత్రిమ చక్కెరలు కలపడం వల్ల అవి ఆరోగ్యానికి మంచి ఎంపిక కాకపోవచ్చు. ఇలాంటి వాటిలో ఆరోగ్యకరమైన పోషకాలు తగ్గిపోతాయి. పండ్లను సహజసిద్ధంగా తినడం చాలా మంచిది, ఎందుకంటే ఫైబర్ సహా ఇతర పోషకాలు పొందవచ్చు. జ్యూస్ త్రాగడం కూడా మంచిదే కానీ, అది ఎక్కువ చక్కెర తీసుకోకూడదని జాగ్రత్తగా చూసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కాపాడుకునేందుకు రోజుకు కొన్ని పండ్లను తినడం ఉత్తమ ఎంపిక.

# రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాస్తే మంచిదేనా?

రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం అనేది చాలా మంది పాటించే సంప్రదాయం. దీని వల్ల జుట్టు ఆరోగ్యానికి కొంత మేలు జరుగుతుందని విశ్వసిస్తారు. అయితే, ఇది ప్రతి ఒక్కరికీ సరిపోదు, ఎందుకంటే జుట్టు రకం, ఆరోగ్య పరిస్థితి, తల చర్మం రకాన్ని బట్టి ఆయిల్ రాయడం మంచిదా లేదా అనేది మారుతుంటుంది. ఇది మంచి ఫలితాలను ఇవ్వాలంటే కొన్ని ముఖ్యమైన విషయాలను గమనించాలి. రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు: జుట్టుకు పోషణ: ఆయిల్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్, ఫ్యాటీ యాసిడ్స్ జుట్టు వేర్లను బలపరుస్తాయి. తల చర్మంలో లోతుగా చేరి పోషణ ఇస్తుంది. ఉదాహరణకు, కొబ్బరి నూనె, ఆముదం నూనె వంటి వాటిలో విటమిన్ ఇ, లౌరిక్ యాసిడ్ వంటి పోషకాలు ఉండడం వల్ల జుట్టు కుదుళ్ళు బలపడతాయి. " బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా..?" జుట్టు పెరుగుదల: తల చర్మానికి తగిన ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, ఇది జుట్టు కుదుళ్ళను ఉత్తేజపరచి జుట్టు పెరుగుదలను సులభతరం చేస్తుంది. చుండ్రు సమస్యల నివారణ: నీలగిరి, టీ ట్రీ ఆయిల్‌లలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు చుండ్రు, తల చర్మ సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రంతా ఈ ఆయిల్ తల చర్మంలో ఉండడం వల్ల ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయి. జుట్టు తేమను నిలుపుకోవడం: రాత్రిపూట ఆయిల్ రాస్తే జుట్టులో తేమ నిలుపుకుంటుంది. పొడిగా ఉన్న చర్మం ఉన్నవారు ఈ పద్ధతిని పాటించడం వల్ల తల చర్మం పొడిబారకుండా ఉంటుంది. "జుట్టు రాలుతుందని చింతించవద్దు.. ఈ సింపుల్ ట్రిక్స్‌తో నివారించుకోండి." జుట్టుకు రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే సమస్యలు: అతి తేలికపాటి తల చర్మం: కొంతమందికి చర్మం ఎక్కువ సెన్సిటివ్‌గా ఉండడం వల్ల రాత్రంతా ఆయిల్ పెట్టుకుని ఉండటం వల్ల పొల్లు, మొటిమలు వస్తాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ రాయడం అంత మంచిది



కాదు. జుట్టు రేచేతనంతో సమస్య: కొంతమంది వ్యక్తులు నిద్రలో తరచూ పక్కన తిరుగుతారు. ఇది ఉండే తల చర్మం లేదా బెడ్డు మీద జుట్టు రేచేయడం జరిగి, తల చర్మానికి ఇబ్బంది కలిగించే అవకాశముంది. తల చర్మం తక్కువ శుభ్రంగా ఉండడం: కొన్ని రకాల తల చర్మం సాధారణంగా తేమ ఎక్కువగా ఉంచుతుంది. దీనికి ఆయిల్ రాస్తే పొటాషియం, పొల్లు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. "జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే ఆయుర్వేద మూలికలు ఇవే!.. ఇంట్లోనే ఇలా ట్రై చేయండి" ఆయిల్ రాయడంలో పాటించాల్సిన జాగ్రత్తలు: తగిన నూనెను ఎంపిక చేసుకోండి: మీ తల చర్మం రకం, జుట్టు అవసరాలు చూసుకుని ఆయిల్ ఎంచుకోవడం మంచిది. కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె వంటి నూనెలు ఎక్కువ మందికి ఉపయోగపడతాయి. పరిమిత మోతాదులో రాయడం: ఎక్కువ మోతాదులో కాకుండా తగిన పరిమాణంలో మాత్రమే ఆయిల్ రాయడం మంచిది. ఎక్కువ ఆయిల్ రాస్తే తల చర్మం, జుట్టు బరువుగా అనిపిస్తుంది. అదే రోజున కడగడం: రాత్రి ఆయిల్ రాసుకున్న తర్వాత మరుసటి రోజు తేలికగా ఒక స్నానం చేసి, ఆరిపోవటానికి వీలుగా శుభ్రం చేసుకోవాలి. మరుసటి రోజున స్నానం చేయకపోతే తల చర్మంలో మురికి పేరుకునే ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం, మంచి తల చర్మం కలిగినవారికి, జుట్టు పొడిగా ఉండే వారికి మంచి పరిష్కారంగా ఉంటుంది. అయితే, ప్రతి ఒక్కరికి రాత్రిపూట ఆయిల్ రాయడం అనేది అనువైనది కాదని గుర్తుంచుకోవాలి




# ఫంకీ సెట్స్ లో జాయిన్ అయిన కాయదు




: గతంలో మూడేళ్ల కిందట శ్రీ విష్ణు అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కాయదు లోహర్ ఇప్పుడు రీసెంట్ గా రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ మూవీతో మరోసారి తెలుగు ఆడియన్స్ ను పలకరించింది. అల్లూరి సినిమా డిజాస్టర్ అవడంతో కాయదుకి పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ డ్రాగన్ మూవీతో అమ్మడు మంచి క్రేజ్ తెచ్చుకుంది. డబ్బింగ్ మూవీ అయినా ఈ సినిమాకు మంచి టాక్ వచ్చింది. దీంతో కాయదు పై తెలుగు దర్శకనిర్మాతల ఫోకస్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే అమ్మడుకు తెలుగులో ఓ క్రేజీ ప్రాజెక్టు దక్కింది. విశ్వక్ సేన్ హీరోగా అనుదీప్ కెవి దర్శకత్వంలో సితార ఎంటర్టైన్మెంట్ నిర్మిస్తున్న ఫంకీ సినిమాలో కాయదు ఛాన్స్ కొట్టేసింది.సితార బ్యానర్ లో ఆఫర్ కొట్టేయడమంటే ఓ రకంగా అమ్మడు బంపరాఫర్ కొట్టేసినట్టే అని చెప్పాలి. ఇక అసలు విషయానికొస్తే అనుదీప్– విశ్వక్ సినిమా ప్రస్తుతం సెట్స్ పై ఉంది. ఈ సినిమా సెట్స్ లో తాజాగా కాయదు జాయినైంది. హైదరాబాద్‌లోని ఎల్‌బి నగర్ లో ఈ సినిమా షూటింగ్ జరుగుతుండగా, విశ్వక్ సేన్, కాయదు కాంబినేషన్ సీన్స్ ను ఈ షెడ్యూల్ లో తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. ముంబై భామ కాయదు, ఇప్పటికే తమిళం నేర్చేసుకుంది. అల్లూరి టైమ్ లోనే కొంచెం తెలుగును కూడా అర్థం చేసుకున్న ఈ భామ ఇప్పుడిప్పుడే తెలుగులో కూడా క్యూట్ గా కొన్ని పదాలను పలుకుతోంది. ఇక సినిమా విషయానికొస్తే ఎలాగైనా ఈ సినిమాతో మంచి హిట్ కొట్టాలని అటు విశ్వక్ సేన్, ఇటు డైరెక్టర్ అనుదీప్ చూస్తున్నారు. ఫంకీ హిట్ అయితే కాయదుకి కూడా తెలుగులో మరిన్ని అవకాశాలు క్యూ కడతాయి. రీసెంట్ గా లైలా సినిమాతో డిజాస్టర్ అందుకున్న విశ్వక్ సేన్ ఇక మీదట తను నటించే ప్రతీ సీన్ ఆడియన్స్ ను ఆకట్టుకునేలా చేస్తానని తెలిపాడు. అనిరుధ్ పై ఎంతో నమ్మకంతో ఉన్న విశ్వక్ కు ఈ సినిమా అయినా తను కోరకుంటున్న హిట్ ను ఇస్తుందేమో చూడాలి.

# అనగనగా ఒక రాజు షూటింగ్‌పై లేటెస్ట్ అప్డేట్!



టాలీవుడ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి తన ప్రైమ్ టైమ్ మొత్తాన్ని వేస్ట్ చేస్తున్నాడు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి తర్వాత నవీన్ నుంచి మరో సినిమా వచ్చింది లేదు. మధ్యలో యాక్సిడెంట్ వల్ల కొంచెం బ్రేక్ రావడం ఓకే కానీ ఆ యాక్సిడెంట్ నుంచి కోలుకున్న తర్వాత కూడా నవీన్ వరుస పెట్టి సినిమాలు చేయడం లేదు. చేసిన ఒక్క సినిమా అయినా ఆడియన్స్ కు ఫుల్ లెంగ్త్ లో ఎంటర్టైన్మెంట్ ఇవ్వాలని కథలను చాలా జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాడు. ప్రస్తుతం నవీన్ హీరోగా నటిస్తున్న చిత్రం అనగనగా ఒక రాజు. కొత్త డైరెక్టర్ మారి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మొన్నా మధ్య నవీన్ బర్త్ డే సందర్భంగా చిత్ర యూనిట్ అనగనగా ఒక రాజు టీజర్ ను రిలీజ్ చేసింది. గొప్పలకు పోయే రాజు గారి పెళ్లి ఎలా ఉండబోతుందనే నేపథ్యంలో టీజర్ ను కట్ చేశారు. టీజర్ చాలా ఫ్రెష్ గా ఎంటర్టైనింగ్ గా అనిపించింది. అప్పటివరకు ఈ సినిమాపై ఉన్న అంచనాలను టీజర్ ఒక్కసారిగా పెంచేసింది. నాగ వంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ గురించి తాజాగా బజ్ వినిపిస్తుంది. మార్చి 2 నుంచి అనగనగా ఒక రాజు షూటింగ్ రాజమండ్రిలో జరగనున్నట్టు సమాచారం. ఒక వారం పాటూ అక్కడే ఈ షెడ్యూల్ జరగనున్నట్టు తెలుస్తోంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి కూడా ఈ షెడ్యూల్ లో పాల్గొననుంది. మార్చి 4న ఆమె పుట్టినరోజును కూడా మీనాక్షి అనగనగా ఒక రాజు సెట్స్ లోనే జరుపుకోనున్నట్టు తెలుస్తోంది. 2025లోనే ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. కాకపోతే ఎప్పుడనేది ఇంకా స్పష్టత రాలేదు.

# కింగ్స్టన్ ట్రైలర్: సముద్రపు లోతుల్లో అంతుచిక్కని రహస్యం

స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గా ఇండస్ట్రీలో బిజీబిజీగా హిట్స్ అందుకుంటున్న జీవి ప్రకాష్ కుమార్ హీరోగా కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపుని అందుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఇక ఈసారి అతను మరో డిఫరెంట్ ఫాంటసీ అడ్వెంచర్ సినిమాతో రాబోతున్నాడు. ఇండియన్ సినిమా పరిశ్రమలో మొదటిసారి సముద్ర అడ్వెంచర్ ఫాంటసీగా కింగ్స్టన్ సినిమా రూపొందింది. ఇక సినిమా ట్రైలర్ విడుదలై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. తెలుగులో ఈ సినిమాను గంగా ఎంటర్టైన్మెంట్స్ ద్వారా మహేశ్వర్ రెడ్డి గ్రాండ్ గా విడుదల చేయబోతున్నారు. తెలుగులో కూడా ఈ సినిమా మంచి హైప్ క్రియేట్ చేసుకుంటోంది. జీవీ ప్రకాష్ కుమార్ 25వ సినిమాగా రానున్న ఈ చిత్రం సముద్రపు లోతుల్లో దాగున్న రహస్యాల కథను వెల్లడించబోతోందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. గోకుల్ బెన్నోయ్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమా, విజువల్ ట్రీట్‌లా కనిపిస్తోంది. ట్రైలర్ నేరుగా మిస్టరీ మూమెంట్‌తో





ప్రారంభమవుతుంది. ఒక అద్భుతమైన కోస్టల్ విలేజ్‌ను పరిచయం చేస్తూ, సముద్రపు నడుమ నిగూఢమైన సంఘటనలు ఏవో చోటుచేసుకుంటున్నట్లు చూపించారు. జీవీ ప్రకాష్ కుమార్ 25వ సినిమాగా రానున్న ఈ చిత్రం సముద్రపు లోతుల్లో దాగున్న రహస్యాల కథను వెల్లడించబోతోందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. గోకుల్ బెన్నోయ్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమా, విజువల్ ట్రీట్‌లా కనిపిస్తోంది. ట్రైలర్ నేరుగా మిస్టరీ మూమెంట్‌తో ప్రారంభమవుతుంది. ఒక అద్భుతమైన కోస్టల్ విలేజ్‌ను పరిచయం చేస్తూ, సముద్రపు నడుమ నిగూఢమైన సంఘటనలు ఏవో చోటుచేసుకుంటున్నట్లు చూపించారు. చావులు దినాలు.. ఘటనలతో సతమతమవుతున్న గ్రామంలో అంతు చిక్కని అగాధం ఉన్నట్లు హైలెట్ చేశారు. అక్కడ ఉన్న గ్రామస్థులకు తెలియని ఓ ఆశకు, దురాశకు మధ్య ముడిపడిన కథ అని అర్థమవుతుంది. కింగ్స్టన్ పాత్రలో జీవీ ప్రకాష్ కుమార్ కనిపిస్తుంటే, అతని పాత్రలోని ఇన్‌టెన్సిటీ ఆసక్తికరంగా ఉంది. కింగ్‌స్టన్ క్యారెక్టర్ మిస్టీరియస్‌గా ఉండటమే కాదు, తన బాధ్యతను తెలుసుకుని పోరాడేలా కనిపిస్తోంది. సముద్రం లోపల ఏదో ప్రమాదకరమైనది దాగి ఉందని సూచించే విజువల్స్ సినిమాపై క్యూరియాసిటీని పెంచేశాయి. దివ్యాభారతి, చేతన్, అళగం పెరుమాల్, ఎలంగో కుమారవేల్ వంటి తారాగణం కూడా ట్రైలర్‌లో కనిపించి ఆసక్తిని రేపారు. కింగ్‌స్టన్ ట్రైలర్ మొత్తం టెక్నికల్‌గా హై స్టాండర్డ్‌లో ఉందని చెప్పొచ్చు. ముఖ్యంగా దిలీప్ సుబ్బరాయన్ యాక్షన్ సీన్స్ హై ఓక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఉన్నాయని తెలుస్తోంది. సినిమాటోగ్రాఫర్ గోకుల్ బెన్నోయ్ సముద్ర దృశ్యాలను సాలిడ్ గా చూపిస్తూ ప్రేక్షకులను మాయలో ముంచెత్తేలా తీర్చిదిద్దారు. ఇక జీవీ ప్రకాష్ సంగీతం బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌గా అదిరిపోయేలా ఉంది. ట్రైలర్ మొత్తంలో కథ గురించి స్పష్టమైన క్లారిటీ ఇవ్వకుండా, మిస్టరీని కొనసాగిస్తూ ఉంచడం మేకర్స్ ప్లాన్ అని స్పష్టమవుతోంది. సముద్రపు లోతుల్లో ఏదో అద్భుతమైనదో, ప్రమాదకరమైనదో దాగి ఉందని సంకేతాలు ఇచ్చారు. అసలు కింగ్స్టన్ ఎవరికి వ్యతిరేకంగా పోరాడతాడు? సముద్రం లోపల దాగున్న రహస్యమేంటి? అక్కడ దెయ్యాలు ఎందుకున్నాయి? అన్నదానికి సమాధానం తెలియాలంటే సినిమా వరకు వేచి చూడాల్సిందే. ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం 2025, మార్చి 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మెరైన్ అడ్వెంచర్ నేపథ్యంలో ఇలాంటి కథ ఇంతవరకు ఇండియన్ సినిమా పరిశ్రమలో రాలేదు. అందుకే, సినిమా విజువల్‌గా అద్భుతమైన అనుభూతిని అందించబోతుందని ట్రైలర్ స్పష్టంగా చెప్పింది. ట్రైలర్ విడుదలతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. మరి, ఈ సముద్రపు మిస్టరీ థ్రిల్లర్ ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.



# వామిక ఫోటోలతో రష్మిక క్షమాపణలు!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న పలు బ్రాండ్స్‌కి అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెల్సిందే. ఆమె బ్రాండింగ్ చేస్తున్న కంపెనీల్లో ఒనిట్సుకా టైగర్ బ్రాండ్ ఒకటి. చాలా కాలంగా రష్మిక ఈ బ్రాండ్‌కి అంబాసిడర్‌గా వ్యవహరిస్తుంది. ప్రతి సంవత్సరం రష్మికతో ఫోటో షూట్ చేసి సదరు సంస్థ తమ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తూ ఉంటుంది. కానీ ఈసారి వామిక గబ్బి ఫోటోలతో ఒనిట్సుకా టైగర్ సంస్థ తమ ఉత్పత్తులను ప్రమోట్ చేసింది. పలువురు రష్మిక ఈ సంస్థ నుంచి తప్పుకుందా అంటూ కామెంట్స్ చేస్తూ ఉంటే, కొందరు రష్మిక పారితోషికం ఎక్కువ డిమాండ్ చేయడం వల్ల ఆమెను తప్పించారని అంటున్నారు. అసలు విషయం ఏంటంటే రష్మిక గత కొన్ని వారాలుగా కాలి గాయం కారణంగా తీవ్రంగా ఇబ్బంది పడుతుంది. అందుకే ఆమె ఒనిట్సుకా టైగర్ సంస్థకు ఈ సారి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించలేనని, అంతే కాకుండా ఫోటో షూట్స్‌కి హాజరు కాలేను అని చెప్పుకొచ్చిందట. దాంతో ఆమె స్థానంలో వామిక గబ్బిని ఎంపిక చేయడం జరిగింది. తాజాగా ఒనిట్సుకా టైగర్ కొత్త బ్రాండ్ అంబాసిడర్ వామిక ఫోటోలను రష్మిక ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. ఈసారి సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనందుకు క్షమాపణలు చెబుతున్నాను అంటూ వామికా ఫోటోకు, ఆమె ధరించిన ఔట్ ఫిట్‌పై ప్రశంసలు కురిపించింది. రష్మిక మందన్న కాలి గాయం కారణంగా చాలా కార్యక్రమాలకు హాజరు కాలేక పోతుంది. ఇటీవల జరిగిన ఒక ఫారిన్ ఈవెంట్‌లోనూ రష్మిక హాజరు కాలేదు. మరో నెల రోజుల పాటు ఆమె పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు తెలియజేసినట్లు సమాచారం అందుతోంది. కాలి గాయం, నొప్పితోనే ఛావా సినిమా ప్రమోషన్‌లో రష్మిక మందన్న పాల్గొన్నది. ఛావా సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. యానిమల్, పుష్ప 2 సినిమాల తర్వాత ఇప్పుడు ఛావా సినిమా ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుంది. కనుక రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాకుండా నేషనల్ స్టార్ హీరోయిన్ అంటూ ఫ్యాన్స్ తెగ సందడి చేస్తున్నారు. మరో వైపు ఈ అమ్మడి సినిమాల జాబితా చూస్తే పెద్దగానే ఉంది. ముందుగా రష్మిక మరో బాలీవుడ్ మూవీ సికిందర్ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సల్మాన్ ఖాన్ హీరోగా మురగదాస్ దర్శకత్వంలో రూపొందిన సికందర్ సినిమా టీజర్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీజర్‌లో రష్మిక మందన్న లుక్‌కి మంచి స్పందన వచ్చింది. కనుక మరోసారి రష్మిక సికిందర్‌తో తన సక్సెస్ జర్నీ కంటిన్యూ చేసే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు గర్ల్ ఫ్రెండ్ సినిమాలోనూ ఈ అమ్మడు నటిస్తుంది. ఇక ధనుష్ తో కలిసి నటించిన కుబేరా సినిమా జూన్ లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. విజయ్ దేవరకొండతో కలిసి కింగ్డమ్ లోనూ కీలక పాత్రలో రష్మిక మందన్న నటించింది అనే వార్తలు వస్తున్నాయి. మొత్తానికి రష్మిక చాలా చాలా బిజీగా ఉంది.



# ప్రతి గ్రామానికి ఆర్థిక పరిపుష్టి చేకూరాలి:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**ప్రతి గ్రామంలో సుస్థిరమైన వనరులను సమకూర్చేందుకు ప్రణాళికలు**

**ప్రైమరీ సెక్టార్స్ అధికారుల సమీక్షా సమావేశంలో**

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప(విజయ సారథి):ప్రాధాన్యతా రంగాలను పటిష్టం చేసి. గ్రామాల ఆర్థిక పరిపుష్టితో పాటు.రైతులను లాభాల బాటలో నడిపించాలని.జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.అన్ని రకాల ప్రాధాన్యతా రంగాలకు చెందిన జిల్లా అధికారులతో.జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలు, పనుల పురోగతి, సాధించిన ప్రగతి.తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లా అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడవాలంటే అన్ని ప్రాధాన్యతా రంగ శాఖలు సమన్వయంతో కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. ముందుగా అన్ని గ్రామాల్లో సామాజిక,ఆర్థిక స్థితిగతులు, అక్కడ అందుబాటులో ఉన్న వనరులు, వనరులను సద్వినియోగం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలకు సంబందించిన ప్రణాళికలు రూపొందించడం. వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు.జిల్లాలోని అన్ని మండలాల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు అవసరమైన చర్యలు చేపట్టాలని,ముందుగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని పైలెట్ గా ఎంపిక చేసి 100 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రారంభించాలన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా. వీరపునాయుని పల్లె మండలంలోని కృష్ణం పల్లె గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని.అందులో భాగంగా ఆ గ్రామంలో అన్ని ప్రధాన్యత రంగాలకు సంబంధించి అన్ని రకాల వనరులను సద్వినియోగం చేస్తూ ఆ గ్రామానికి ఆర్థిక పరిపుష్టి చేకూర్చడం జరుగుతుందన్నారు. అదే సపూర్తితో జిల్లాలోని అన్ని మండలాల్లో.వ్యవసాయం, ఉద్యాన, పది పరిశ్రమ, పశు సంపద, పౌల్ట్రీ, మత్స్య సంపద, పట్టుపరిశ్రమ, కుటీర పరిశ్రమలు, వివిధ ఫైనాన్షియల్ కార్పోరేషన్ ల ద్వారా, బ్యాంకుల సహకారం ద్వారా, రైతు సంఘాలు, స్వయం సహాయక సంఘాల ప్రధాన భాగస్వామ్యంతో.ఒక గ్రామానికి అన్ని రకాలుగా ఆర్థిక పరిపుష్టి చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో మరో ఏడాదిలోపు ఒక్క లక్ష ఎకరాలను సాగులోకి తేవాలని, ఉద్యాన పంటల సాగుకు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో.ఎంపిక చేసిన 100 గ్రామాల్లో మొత్తం పచ్చదనంతో నింపాలన్నారు. వ్యవసాయ సాగుతో పాటు. 60% పైగా ఉద్యనసాగును, మిగిలిన సూక్ష్మ శాతాన్ని పశు సంపదతో పునరుజ్జీవ కల్పన సాధించాలన్నారు. గ్రామాల్లో సుస్థిరమయిన వనరులను సమకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. వ్యవసాయ శాఖ పరిధిలో. రానున్న ఖరీఫ్ సీజన్ లో విస్తృతంగా సాగుబడిని పెంచడంతో పాటు అధిక దిగుబడులను సాధించేలా యాజమాన్య పద్ధతులను రైతులు పాటించేలా అవగాహన పెంచాలన్నారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ శాఖలతో కలిపి. సమ్మిళిత సాగుబడులను ప్రోత్సహించాలన్నారు. అలాగే సాయిల్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్స్ (ఎస్.డబ్ల్యు.పి.సి.) నిర్వహణను పెంచాలన్నారు. జిల్లాలోని ఎఫ్.పి.ఓ. లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో అధికారులు రైతులతో మమేకమై వారికి సలహాలు, సూచనలు అందించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన సాగులో.సేంద్రియ పద్ధతులను ప్రోత్సహించి ఆరోగ్యకరమైన దిగుబడులను పెంపొందించాలన్నారు. ఉద్యాన పంటల సాగుబడిని పెంపొందించేందుకు రైతుల్లో అవగాహన పెంచాయాలన్నారు. ఫారం పాండ్ ఏర్పాటు చేసే ప్రతి పొలంలో.కొన్ని ఉద్యాన మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి.ఒక సరికొత్త ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాలో వర్షపాతం సంతృప్తికరంగా నమోదు అయ్యే పరిస్థితులు తక్కువగా ఉండడంతో. సూక్ష్మ సేద్యం ద్వారా సాగుబడి విస్తీర్ణాన్ని పెంపొందించాలన్నారు. పశుసంవర్ధక శాఖను మరింత విస్తృతం చేస్తూ.పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకల పెంపకందార్లను ఆర్థికంగా ముందుకు నడిపించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. సంచార పశువైద్య శాలల ద్వారా గ్రామస్థాయిలో. సేవలను విస్తృతం చేయాలన్నారు. ఎక్కడా కూడా పశుసంపదకు పశుగ్రాసం కొరత లేకుండా చూడాలన్నారు. పశువులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా.ముందస్తు వ్యాక్సిన్లు వేయించాలని సూచించారు. మార్క్ ఫెడ్ సహకారంతో రైతులకు సీజన్ల వారీగా అవసరమైన అన్ని రకాల ఎరువులను, పెస్టిసైడ్స్ ను అన్ని రైతుసేవా కేంద్రాల పరిధిలో అందుబాటులో ఉంచాలన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యసాధనలో భాగంగ గ్రామాల్లో ఆరోగ్యం, వ్యవసాయం, మార్కెటింగ్, నూతన పారిశ్రామిక పెట్టుబడులను ప్రోత్సహించాలన్నారు.జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా.జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సజావుగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో పట్టు, మత్స్య పరిశ్రమలకు పునరుజ్జీవం కల్పించేలా ప్రణాళికలు రూపొందించి కార్యాచరణ చేపట్టాలన్నారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రాథమిక రంగాలను పటిష్ట పరచడం కోసం క్షేత్ర స్థాయిలో అధికారులు సాంకేతికంగా, శాస్త్రీయంగా నైపుణ్యతతో క్రియాశీలంగా బాధ్యతతో పనిచేయాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి. మండల స్థాయిలో స్థితిగతులను ఆయా అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలిచ్చారు.×

అనంతరం జాతీవ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా... మార్చి 1వ తేదీ నుండి మార్చి 30వ తేదీ వరకు పశుసంవర్ధక శాఖ అధికారులు చేపట్టే కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఎస్.ఈ. వెంకట్రామయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ, సీఎస్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్, ఏపీఎంఐపీ పీడి వెంకటేశ్వర రెడ్డి, డిసిఓ సురేష్ కుమార్, ఆత్మ పొడి విజయ లక్ష్మి, మార్క్ ఫెడ్ ఎండి పరిమళ జ్యోతి, ఆగ్రోస్ ఎండి జోయల్ విజయ్ కుమార్, హార్టికల్చర్ ఎడి జోతిర్మయి, సిరి కల్చర్ ఎడి శ్రీనివాసులు, ఫిషరీస్ డిడి శాంతి, ఎపి సీడ్స్ ఏఎం జగదీశ్, రిశ్రమలు వివిధ ప్రాధాన్యత రంగాలకు చెందిన జిల్లా అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

---

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం(విజయ సారథి):గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్టిక్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ ( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం మెరుగైన అమలు కోసం) జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.×- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని స్కాన్ సెంటర్లను పకడ్బందీగా తనిఖీ చేయాలన్నారు. అలాగే ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని, గర్భస్థ పిండ లింగం నిర్ధారణ నిషేదిత చట్టము మరియు స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే ఈ సమాచారాన్ని ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రజలు తెలియజేయాలని, అటువంటి వారి ఫోన్ నెంబర్లు, చిరునామా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని ఆదేశించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం జిల్లాలో పకడ్బందీగా అమలు పరిచే విధంగా యంత్రాంగం పలు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఈ చట్టంపై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను తెలియ పరచాలని, ముఖ్యంగా సోషల్ మీడియాని సంపూర్ణంగా వినియోగించుకోవాలన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని, చట్టం అతిక్రమిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా, లేదా ప్రోత్సహించనా అట్టివారిపై కూడా చర్యలు తప్పవన్నారు.- ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డా.దుర్గేష్, డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్ డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.సూర్యనారాయణ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుమూర్తి శెట్టి, డెమో త్యాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం/తాడిపత్రి(విజయ సారథి):తాడిపత్రి మండలంలోని యర్రగుంటపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పంపిణీ చేశారు. శనివారం యర్రగుంటపల్లిలో తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డితో కలిసి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.×- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారుల బాగోగులు అడిగి తెలుసుకుని పెన్షన్ సక్రమంగా అందిస్తున్నారా అంటూ లబ్ధిదారులతో ఆరా తీశారు. అనంతరం గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ కింద లబ్ధిదారురాలు వెంకట లక్ష్మమ్మ ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంతకు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. త్వరగా ఇంకుడు గుంతను పూర్తి చేయాలని సూచించారు. తదనంతరం గ్రామంలో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ను తనిఖీ చేసి, వర్మీ కంపోస్ట్ తయారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను ప్రతి గ్రామంలో పనిచేసేలా చూడాలన్నారు. ఇక్కడ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్లాత్ మిత్రులకు జీతాలు ఇవ్వాలని, వారికి అవసరమైన జాకెట్, గ్లౌజులు సరిపడా ఇచ్చారా లేదా అనేది నివేదిక అందించాలని డ్వామా పిడిని ఆదేశించారు. ఆ తర్వాత గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం కంప - ఎన్పీవై కింద గ్రామం వద్దనున్న అటవీ శాఖ నర్సరీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ విత్తనాలు ఎలా తయారు చేస్తారు, ఏ రకమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కూలీలతో మాట్లాడుతూ జిల్లా కరువు జిల్లా అని, నర్సరీలో ఎక్కువ మొక్కలు నాటాలని, బాగా పనిచేయాలని, కూలీ డబ్బులు సమయానికి అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అవినీతి ఉండరాదని, పెన్షన్లను పంపిణీ చేసే వారి ప్రవర్తన సానుకూలంగా ఉండాలని, ఈ విషయమై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నామన్నారు. అనంతరం స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ అనంతపురం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ను పరిశీలన చేశామన్నారు. అలాగే ఇంటింటికి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో విస్తృతస్థాయిలో ప్లాంటేషన్ చేపట్టాలని శ్రద్ధ పెట్టడం జరిగిందని, అటవీ శాఖ పరిధిలో ఉపాధి హామీ కింద నర్సరీలను కూడా మంజూరు చేయడం జరిగిందని, నర్సరీలలో పనులు ఎలా జరుగుతున్నాయని తనిఖీ చేసామన్నారు. ఈ ప్రాంతంలో ముఖ్యమైన ఎన్ హెచ్ 544డి ప్రాజెక్టు వస్తోందన్నారు. ఈ జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు స్వయంగా తాను చూసి జాయింట్ కలెక్టర్ ని క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలని చెప్పడం జరిగిందని, అనంతపురం నుండి కడప సరిహద్దు వరకు ఆరు మండలాలలో ఈ రహదారి వస్తోందని, ఆయా మండల తహసిల్దారులు ప్రతి రెవెన్యూ గ్రామంలో పనులు చేపడుతున్నారని, త్వరగా పనులు చేయాలన్నారు. ఈ రహదారి ఏర్పాటుతో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గంటసేపు ప్రయాణం 40 నిమిషాలకు తగ్గుతుందన్నారు. జాతీయ రహదారి ఏర్పాటు వల్ల తాడిపత్రి నుంచి బెంగళూరు, మద్రాసుకు హార్టికల్చర్ ఉత్పత్తులు, కరివేపాకు తీసుకువెళ్లేందుకు భద్రత ఉంటుందని మరియు సమయానికి వెళ్లగలిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ రహదారిని పూర్తి చేయడంలో అధికారులు కష్టపడి పని చేయాలని, ఇందుకు ఆయా గ్రామస్తులు సహకారం అందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి మెమెంటో అందించి సర్పంచ్ సన్మానించారు.- ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, డ్వామా పిడి సలీం భాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, తహసీల్దార్ రజాక్ వలి, ఎంపిడిఓ ఫజిల్ భాష, గ్రామ సర్పంచ్ యుగంధర్, ఈవోఆర్డీ వెంకటేష్, అటవీ అధికారి దీన, ఎపిఓ ఆదినారాయణమ్మ, ఆయా శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**తాడిపత్రి మండలంలోని యర్రగుంటపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి, తదితరులు**

**అనంతరం యర్రగుంటపల్లిలో వ్యక్తిగత ఇంకుడుగుంతకు భూమి పూజ.. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ మరియు గ్రామ సచివాలయం తనిఖీ.. నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



## రాఘవేంద్ర స్వామి మఠం లో గురు వైభోత్సవాలు



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మటంలో గురువు వైభోత్సవాలు పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి.గురు వైభోత్సవాలకు పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బృందావనానికి విశేష ఫల పంచామృత అభిషేకాలు క్షీరాభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలు పట్టు వస్త్రాలతో అలంకరించి మంగళహారతులు ఇచ్చారు. డోలోత్సవం మండపంలో పీఠాధిపతి రాఘవేంద్ర స్వామి బంగారు ప్రతిమకు పుష్పార్చన నిర్వహించి మంగళహారతులు ఇచ్చారు.మంత్రాలయం రాఘవేంద్ర స్వామికి పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామిజీ ఆధ్వర్యంలో బంగారు రథోత్సవం నిర్వహించారు. గురు వైభవోత్సవాలు పురస్కరించుకొని పీఠాధిపతి రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్ర స్వామి బంగారు ప్రతిమను రథోత్సవం పై ఉంచి పండితుల వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం ప్రాకారం చుట్టూ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి స్వామి శ్రీ మఠం అసిస్టెంట్ పిఆర్ఓ హోన్నాలి వ్యాసరాజ స్వామి పాల్గొన్నారు.

## మీరు పూర్తి చేసుంటే.. ఇలా జరిగేది కాదేమో: జూపల్లి

నాగర్‌కర్నూల్: ఎస్ఎల్‌బిసి ప్రమాదంలో చిక్కుకుపోయిన వారిని వెలికి తీసేందుకు టన్నెల్ బోరింగ్ మిషన్‌ను కట్టింగ్ చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మనుషులు ఆనవాళ్లు ఉన్నచోట తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. 5-8 మీటర్ల మట్టి దిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కనిపించాయని.. మరో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోందని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో మొత్తం 11 విభాగాల వాళ్లు పని చేస్తున్నారని పేర్కొన్నారు.పనులు వేగంగా జరగటం లేదని విమర్శిస్తున్నకొందరికి లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలియదని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరంలో 200 కి.మి. సొరంగం తవ్వామని అంటున్న హరీశ్ రావు.. పదేళ్లలో ఎస్ఎస్‌బిసిలో 20 కి.మి.లు టన్నెల్ ఎందుకు తవ్వలేదు అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎస్ఎల్‌బిసి పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఈ ఘటన జరిగేది కాదేమో అని ఆయన అన్నారు.



## నారా లోకేష్ కాన్వాయ్ అడ్డుకునే ప్రయత్నం

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయంలో మంత్రి నారా లోకేశ్ కాన్వాయ్‌ను జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు అడ్డుకున్నారు. నియోజకవర్గంలోని పలు సమస్యలపై వారు మంత్రికి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లారు. భద్రతా అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వెంటనే మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్ రంగ ప్రవేశం చేసి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే సిపిఎం , ఏఐఎస్ఎఫ్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు,



## మంత్రాలయం రాఘవేంద్ర స్వామి సన్నిధిలో నారా లోకేష్‌హెలిప్యాడ్ గ్రౌండ్లో ఘన స్వాగతం పలికిన జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి.



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామిని మంత్రి నారా లోకేశ్ దర్శించుకున్నారు. మఠం అధికారులు శ్రీపతి ఆచార్, ఐపీ నరసింహామూర్తి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామదేవత శ్రీ మంచాలమ్మ దేవికి విశేష కుంకుమార్చన నిర్వహించి, మంగళహారతులు ఇచ్చారు. వి మఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కారిడార్ను ప్రారంభించారు.అనంతరం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామిజీ మంత్రి నారా లోకేశ్‌ను శాలువాలతో సత్కరించి ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. మంత్రాలయం వచ్చిన మంత్రి గురు వైభోత్సవాల పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు పడి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని రాఘవేంద్ర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు.



# బిజెపి శ్రీకాకుళం వెస్ట్ మండల సమావేశం



శ్రీకాకుళం(విజయ సారథి):బిజెపి శ్రీకాకుళం నగరం వెస్ట్ మండల సమావేశం ఈ రోజు వెస్ట్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చింతాడ భూషణ రావు అధ్వర్యంలో జరిగింది. మండలంలో పోలింగ్ బూత్ అధ్యక్షుల నియామకం, శక్తి కేంద్రాల విభజన, శక్తికేంద్రాలకు ఇంఛార్జ్ లను, మండల కమిటీలో బాధ్యతలు మొదలైన విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర పదాధికారి పైడి వేణుగోపాలం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి, శవ్వాన ఉమామహేశ్వరి, బిజెపి శ్రీకాకుళం జిల్లా సహ ఎన్నికల అధికారి, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వర రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు గాంధి, సురేష్ బాబు సింగ్, వేమూరు ఉమామహేశ్వర రావు, పూజారి చెల్లయ్య, సనపల రామారావు, వేమూరు ఉమామహేశ్వర రావు, సింగుపురపు వెంకట రమణ, కోరాడ అప్పలరాజు, సురవరపు పద్మ,, నల్లాన ప్రసాదు, పూజారి సత్యనారాయణ, గేదెల జయ, అమరావతి, పి. ఆశా, ఎ. జ్యోతి, జి. నరేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు




కర్నూలు(విజయ సారథి):కర్నూల్ పట్టణంలో, స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వం సాధికారత ఆదేశాల మేరకు , అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలసందర్భంగా, మార్చ్ 1 నుండి 8 వరకు మహిళా హక్కులు ,మానవ హక్కులు, సమాన వేతనం, పనిలో గౌరవం, మహిళకు, బాలికలకు ,రక్షణలో భాగంగా, ప్రజలు ప్రజాస్వామ్యకవాదులు, కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. అందులో భాగంగా నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, స్కూలు విద్యార్థులు, మెప్మా పొదుపు సంఘాల మహిళలు మరియు కలెక్టర్ కార్యాలయం నుండి మెడికల్ కాలేజ్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ లో మహిళలు మరియు బాలికలందరికి హక్కులు,సమానత్వం, సాధికారత ఉండాలని సమాజానికి ప్లే కార్డు ద్వారా నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని పి.నిర్మల, ఏసిడిపిఓ రేవతి జోష్న, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాస్ ఆచారి, డిసిపిఓ శారదా, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ పి. మేరీ, స్వర్ణలత, మరియు ఫేవోర్డ్ నెట్వర్క్ ఏవి రమణయ్య ,కొమ్ము పాలెం శ్రీనివాస్ , మధు, శకుంతల, ఎలీషాబాబు పాల్గొన్నారు

# బనగానపల్లెలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరితగతిని పూర్తి చేయాలని అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశం

## బనగానపల్లెలో డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి?

## బనగానపల్లెలోని ఆస్థానంలో సీసీ రోడ్ల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్న మంత్రి



బనగానపల్లె(విజయ సారథి):బనగానపల్లె పట్టణంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.. నేడు బనగానపల్లె పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను మంత్రి స్వయంగా పరిశీలించారు. జుర్రేరు వాగులోకి మురికి నీరు కలవకుండా, ప్రత్యామ్నాయంగా కొత్తగా పట్టణంలో నిర్మిస్తున్న ఈ డ్రైనేజీ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు..ఆస్థానం వద్ద సీసీ రోడ్ల రోడ్ల పనులు పరిశీలనఅనంతరం బనగానపల్లెలోని ఆస్థానం వద్ద సీసీ రోడ్ల అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించడం జరిగింది. సీసీ రోడ్ల పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని, అదే సమయంలో పనుల నాణ్యతా విషయంలో రాజీపడకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెనుకడుగు కాయం

శ్రీకాకుళం(విజయ సారథి):శ్రీకాకుళం జిల్లా మరోసారి వెనుకకు నెట్ట బడుతుందని ఈ బడ్జెట్ ద్వారా రుజువైందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, కార్యదర్శి వర్గసభ్యులు కే. మోహన్ రావు విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో శ్రీకాకుళం జిల్లాకి తీవ్ర అన్యాయం జరిగిందని వారు అన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన ఈ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఈ బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించలేదు. వంశధార బహుద నదులు అనుసంధానం చేసి ఇచ్ఛాపురం వరకు సాగునీరు ఇవ్వవలసిన నేరేడు బ్యారేజీ ప్రస్తావన బడ్జెట్లో లేదని వారన్నారు. బ్యారేజ్ నిర్మాణానికి 600 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని దానికి ఒక పైసా కూడా కేటాయింపు చేయలేదని విమర్శించారు . 21 గ్రామాల ప్రజల త్యాగాలతో నిర్మించిన రిజర్వాయర్ ఒక పెద్ద చెరువుగా మిగిలిపోతుందని వారు అన్నారు. వంశధార రిజర్వాయర్ 20 టీఎంసీలు నీరు నింపితే జిల్లాలో 2,50,000 ఎకరాలకు రెండు పంటలకు నీ రు ఇవ్వొచ్చని తద్వారా జిల్లా ప్రజలకు 1000 కోట్లు నుంచి 1500 కోట్లు ఆదాయం వస్తుందని వారు అన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ డబల్ ఇంజన్ సర్కారే అధికారంలో ఉంది అయినా నేరడు బ్యారేజ్ పనులు ఎందుకు ప్రారంభించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నాగావళి వంశధార అనుసంధానం ప్రకటనలకే పరిమితమైందని వారు విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు .అచ్చన్నాయుడు ప్రాజెక్టులకు ఎందుకు నిధులు కేటాయించలేదని వారు ప్రశ్నించారు. గొట్టా బ్యారేజ్ నిర్మాణం చేసి 50 సంవత్సరాలు కావస్తుందని శిథిలా వ్యవస్థకు చేరుకుందని ఏ క్షణంలోనైనా కూలిపోయే అవకాశం ఉందని అది కూలిపోతే జిల్లా మరొక 50 ఏళ్లు వెనుకకి పోతుందని వారన్నారు. వంశధార ఆధునికరణ కోసం 1500 కోట్లు అవసరమని నిపుణులు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఒక్క పైసాకూడా కేటాయింపు చేయలేదని విమర్శించారు. వంశధార ఆధునికరణ చేయడం ద్వారా మరో 30 వేల ఎకరాలకు నీరు అదనంగా ఇవ్వొచ్చని చివర భూములకు నీరు అందుతాద ని అని వారన్నారు. వంశధార ఆధునికరణ కోసం ఎడమ కాలువ 104 కిలోమీటర్లు కుదుకాలుగా 73 కిలోమీటర్లు దీని లైనింగ్ చేయడం కోసం 800 కోట్లు అవసరమని , షట్టర్ల కోసం 100 కోట్లు, కాలువ కు ఉన్న 250 స్ట్రక్చర్స్ ను రీ కన్స్ట్రక్షన్ చేయడానికి 300 కోట్ల రూపాయలు, పిల్ల కాలువలు మరమ్మత్తులకు 300




కోట్లు అవసరమని నిపుణులు చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఒక్క పైసా కూడా కేటాయించలేదని వారు విమర్శించారు. జిల్లా అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని బడ్జెట్ కేటాయింపుల ద్వారా మరోసారి రుజువైందని అన్నారు. వంశధార పనులకి ఆఫ్ షో ర్ కి బడ్జెట్లో కేటాయించిన నిధులు పాత బిల్లులు చెల్లింపుకు మాత్రమే సరిపోతుందని కొత్తగా పనులు చేయడానికి నిధులు సాలవని అన్నారు .ఆఫ్ షో ర్ కి ప్రస్తుతం 532 కోట్లు కేటాయింపు చేస్తే తప్ప అది పూర్తి అయ్యే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు లక్షల కోట్ల బడ్జెట్లో శ్రీకాకుళం జిల్లాకి కేటాయింపులు శూన్యమనీ అన్నారు. వంశధార ఆధునికరన కు 1500 కోట్లు కేటాయించాలని,నేరడి బ్యారేజీ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జీడీపంటకి గిట్టుబాటు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

# విద్యార్థిని శ్రీలేఖ ను పరామర్శించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

## మెరుగైన వైద్య సేవలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

కర్నూలు(విజయ సారథి):సి.బెళగల్ మండలం, పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీలేఖ మీద చెట్టు విరిగి పడడంతో గాయాలై ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో అడ్మిట్ చేసిన నేపథ్యంలో శనివారం ఉదయం 6 గంటలకు ఆస్పత్రికి వెళ్లి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థినిని పరామర్శించారు.పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా పాఠశాల లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఈ



సందర్భంగా స్కూలు ఆవరణంలో మీటింగ్ జరుగుతుండగా హఠాత్తుగా పక్కన ఉన్న చెట్టు కూలిపోయి విద్యార్థుల మీద పడడంతో 8వ తరగతి చదువుతున్న శ్రీలేఖ అనే విద్యార్థిని కి నడుముకు గాయాలు కాగా మరో 6 మందికి చిన్నపాటి గాయాలు అయ్యాయి. నడుముకు దెబ్బ తగిలిన విద్యార్థినిని అంబు లెన్స్ లో గ్రామంలో ఉన్న పి హెచ్ సి కి తరలించి, అక్కడ ఫస్ట్ ఎ యిడ్ చేయించి, కర్నూలు జనరల్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశాం౯ు.. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న విద్యార్థినిని పరామర్శించారు.. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందచేయాలని ఆస్పత్రి సూపరిం టెండెంట్, వైద్యులను ఆదేశిం చారు..తల్లిదండ్రులతో మాట్లాడి, ఆందోళన చెందవద్దని, విద్యార్ధ్థినికి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుక౯ుంటామని, ప్రభుత్వం అండగా ఉ ంటుందని కలెక్టర్ తల్లిదం డ్రుల కు ధైర్యం చెప్పా౦౯ు..కలెక్టర్ వెంట ఆసుపత్రి సూప రింట౯ెండె ంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సంబ ంధిత విభాగాల వైద్యులు ఉన్నారు.

# రాఘవేంద్ర స్వామి గురు వైభోత్సవాలలో మంత్రి లోకేష్ తో కలిసి పాల్గొన్న ఎం.పి నాగరాజు




.మంత్రాలయం(విజయ సారథి):కర్నూలు జిల్లా మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్రస్వామి గురు వైభవోత్సవ వేడుకల్లో రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. ముందుగా గ్రామ దేవత మాంచలమ్మను, అనంతరం గురు రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న వారు.గురు వైభోత్సవాలలో భాగంగా మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో నిర్వహించిన పాదుకాభిషేకం , పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మంత్రి,ఎం.పిలను దీవిస్తూ సన్మానించారు.అంతకుముందు హెలికాప్టర్ ద్వారా మంత్రాలయం స్కూల్ గ్రౌండ్ కి చేరుకున్న మంత్రికి లోకేష్ కి ఎం.పి నాగరాజు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎం.ఎల్.సి బీ.టి నాయుడు, మంత్రాలయం టిడిపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక కష్టాలున్నా హామీలు అమలుచేసే దిశలో ముందుకు వెళ్తున్నాం

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్.పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్

కర్నూలు(విజయ సారథి):రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు మంచి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని బంగారుపేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. పింఛన్ల పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆయన లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని.. సమయానికి పింఛన్ అందజేస్తున్నారని మహిళలు మంత్రితో చెప్పారు.అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ



గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సూపర్ 6 హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. దేశ విదేశాల్లోని పెట్టుబడిదారులు ఏపీవైపు చూసే పరిస్థితిని కల్పిస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇండస్ట్రియల్ పాలసీ వల్ల ఏపీకి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కష్టపడుతున్నట్లు తెలిపారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో ముందుంచుతామన్నారు. పరిస్థితులను అర్థం చేసుకొని ప్రజలందరూ ఓపికతో ఉండాలని కోరుతున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యస్. రవీంద్ర బాబు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల(విజయ సారథి):ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజులపాటు మహిళా సాధికారతపై అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, అడిషనల్ ఎస్పీ మంద జావలి ఆల్ఫెన్స్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు ఆడబిడ్డ పుట్టగానే బిడ్డను అభినందిస్తూ బిడ్డ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. అలాగే గతంలో మహిళలు సాధించిన విజయాలను గుర్తుకు తెచ్చుకుంటూ స్మరించుకోవాలన్నారు. సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలను గుర్తించి సంబంధిత మహిళలకు చేయూతనందించి స్వశక్తితో ఎదిగేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్త్రీ పారిశ్రామికవేత్తగా రాణిస్తే వేలాది మంది మహిళలను భాగస్వామ్యం చేయడమే కాకుండా సంబంధిత మహిళలు ఆర్థికంగా నిలుదొక్కునేటట్లు చేయొచ్చని కలెక్టర్ తెలిపారు. స్త్రీ పురుష తారతమ్యం లేకుండా పిల్లలను మంచిగా చదివించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్ది సమాజాన్ని ముందుకు నడిపించే స్థాయికి తీసుకురావాలన్న ఆలోచన తల్లిదండ్రుల్లో ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతోందన్నారు. అంతకుముందు ఇండోర్ స్టేడియంలో మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారుఅడిషనల్ ఎస్పీ మంద జావలి ఆల్ఫెన్స్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేకత, హోదాను, గుర్తింపును తెచ్చుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి సిపిఓ వేణుగోపాల్ భూగర్భ జల శాఖ డిడి రఘురాం, ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా, సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి, పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

కాకినాడ(విజయ సారథి): రోడ్డు ప్రమాదంలో కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం గ్రామ ఎన్ హెచ్ 16 పై రోడ్డు జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్ సుంకు నూకరాజు అనే బాబ్జి(47) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు నూకరాజు ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామం వైపు నుండి సోమవరం గ్రామం వైపు కాళీ మంచినీళ్లు బాటిల్స్ తో కలిగిన ఆటో తో రోడ్డు జంక్షన్ దాటుతుండగా జగ్గంపేట వైపు నుండి తుని వైపు వెళ్తున్న కారు శుక్రవారం రాత్రి 9:30 సమయంలో ఢీకొనడంతో ఆటో డ్రైవర్ నూకరాజు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య తో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. మృతదేహాన్ని పంచనామా చేసి అనంతరం ప్రత్తిపాడు ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసును కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com